


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 142 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల మంగళవారం 27 జనవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 142 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA TUE 27 JANUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు



వివరాలు 2లో..

### రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక

- గణతంత్ర దినోత్సవ పరేడ్ జాతీయ గర్వానికి నిదర్శనమని ప్రధాని మోదీ అన్నారు
- పరేడ్ మన ప్రజాస్వామ్య బలాన్ని, వారసత్వ సంపదను చాటిచెప్పిందని ప్రశంస
- వేడుకల అనంతరం సంప్రదాయాన్ని పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచిన ప్రధాని
- ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన మోదీకి ఘన స్వాగతం
- భారత భద్రతా వ్యవస్థల శక్తిసామర్థ్యాలు అద్భుతమని కొనియాడిన ప్రధాని

- రాష్ట్రపతి బగ్గీలో కర్తవ్యపథ్‌కు ద్రౌపది ముర్మ
- జాతీయ జెండానుఆవిష్కరించిన రాష్ట్రపతి
- 21 గన్ సెల్యూట్ గౌరవ వందనం
- ప్రత్యేక ఆకర్షణగా మోదీ తలపాగా






## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

- ఆత్మకూరులో నూతనంగా నిర్మించిన లూథరన్ చర్చిని ప్రారంభించిన మంత్రి
- దేవుడు పెట్టే పరీక్షలను జయించే శక్తిని కూడా ఇస్తాడని ఉద్బోధ
- కులమతాలకు అతీతంగా ఐక్యంగా పనిచేసి అభివృద్ధి సాధిద్దామన్న లోకేశ్
- కష్టాల్లో ఉన్న తోటివారికి అండగా నిలవాల్సిన బాధ్యత మనపై ఉందని వ్యాఖ్య

అందరూ ఐక్యంగా, కలిసికట్టుగా పనిచేస్తే మంగళగిరి నియోజకవర్గాన్ని దేశంలోనే ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవచ్చని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. సోమవారం నాడు మంగళగిరి పట్టణంలోని ఆత్మకూరులో ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ సంఘం

- మిగతా 2లో



## భారత్‌తో మాది చారిత్రక బంధం

### రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపిన ట్రంప్

- భారత రిపబ్లిక్ డే
- ప్రపంచంలోనే పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్యాల మధ్య చారిత్రక బంధం ఉందన్న ట్రంప్
- భారతీయులకు విషెస్ చెప్పిన అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో
- ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళతామని వెల్లడి

- మిగతా 2లో



## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..

### తగ్గనున్న కార్ల ధరలు!

- విజయవంతమైన భారత్ ప్రపంచానికి ఎంతో మేలు చేస్తుందన్న ఈయూ అధ్యక్షురాలు
- భారత్, యూరోపియన్ యూనియన్ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందానికి రంగం సిద్ధం
- ఈ ఒప్పందంతో 200 కోట్ల మందితో అతిపెద్ద మార్కెట్ ఏర్పాటు
- యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలు భారీగా తగ్గే అవకాశం

- మిగతా 2లో



## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన గవర్నర్

- భద్రతా దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించిన గవర్నర్
- అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రభుత్వం సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందన్న అబ్దుల్ నజీర్
- 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని వెల్లడి

చరిత్రలో తొలిసారి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో గణతంత్ర దిన వేడుకలను నిర్వహించారు. హైకోర్టు సమీపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకలు ప్రభుత్వ ప్రతిష్ఠను చాటేలా సాగాయి. రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అధికారిక గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు మంత్రులు, అధికారులు హాజరయ్యారు. ఇండియన్ ఆర్మీ, సీఆర్‌పీఎఫ్, కర్నూల్ ఏపీఎస్పీ రెండో బెటాలియన్ సహా వివిధ భద్రతా దళాలు గవర్నర్‌కు గౌరవ వందనం అందించాయి.

వివరాలు 2లో..





## అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం



- ఈ వేడుకలు రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టాయన్న పవన్
- సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి విశ్వనగరం అవుతుందని ఆకాంక్ష
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన ఉంటుందని హామీ

- మిగతా 2లో

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

- గణతంత్ర దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఆధ్వర్యంలో 'ఎట్ హోమ్'
- వివిధ రంగాల ప్రముఖులు, స్వాతంత్ర్య సమరయోధులతో సందడిగా లోక్ భవన్
- ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదకరంగా సాగిన కార్యక్రమం
- కట్టుదిట్టమైన భద్రత నడుమ ఘనంగా ముగిసిన తేనీటి విందు

- మిగతా 2లో



## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?



### జోగి రమేశ్ పై వాసంశెట్టి ఫైర్

- కల్తీ మద్యం కేసులో బెయిల్ పై విడుదలైన జోగి రమేశ్
- ఏ ప్రమాణానికైనా సిద్ధమన్న రమేశ్
- అడ్డంగా దొరికిపోయి దొంగ ప్రమాణాలు చేస్తే ఎలాగన్న వాసంశెట్టి

- మిగతా 2లో



## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

- కూకట్‌పల్లిలో మాంజా కారణంగా ఐదేళ్ల బాలిక మృతి
- ఇద్దరు కుమార్తెలతో ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా ఘటన
- బాలిక మెడకు చుట్టుకుని కిందపడి అక్కడికక్కడే మృతి

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# బహుముఖ ప్రజ్ఞాశాలి పోతుకూచి

పోతుకూచి సాంబశివరావు బహుముఖ ప్రజ్ఞాశాలి. పద్య వచన గేయ కవిగా, రచయితగా, న్యాయవాదిగా, అనువాదకునిగా, పత్రికా రచయితగా, నటునిగా, నాటక కర్తగా, లఘు కవితా ప్రక్రియ ప్రారంభకునిగా, సాహితీ సంస్థల వ్యవస్థాపక బాధ్యునిగా, మహా సభల నిర్వాహకునిగా, జర్నలిస్టుగా, సంపాదకునిగా...ఇలా చెప్పుకుంటూ పోతే...అసమాన ప్రతిభ కనబరిచి, బహుముఖీన, అగణిత సేవలు అందించిన ప్రతిభా శాలి ఆయన. తూర్పుగోదావరి జిల్లా, ఆలమూరు గ్రామంలో పోతుకూచి నరసింహమూర్తి, సూరమ్మ దంపతులకు 1927, జనవరి 27వ తేదీన జన్మించాడు. ప్రాథమిక విద్య కోటిపల్లి, ఆలమూరు గ్రామాలలో, ఉన్నత పాఠశాల విద్య రామచంద్ర పురంలో, కళాశాల విద్య కాకినాడలో చదివాడు. హైదరాబాదులో ఎల్.ఎల్.బి. చదివి న్యాయవాదిగా వృత్తిని కొనసాగించాడు. కథా రచయితగా దాదాపు 350 కథలు వ్రాశాడు. అయన కథలు ఆంధ్రపత్రిక, కిన్నెర, యువ, ఆంధ్రప్రభ, పుస్తకం, కృష్ణాపత్రిక, ఆంధ్రప్రదేశ్, ఆంధ్రభూమి, ఆంధ్రజ్యోతి, అనామిక, చిత్రగుప్త, భారతి, తెలుగు స్వతంత్ర మొదలైన పత్రికలలో ప్రచురింప బడ్డాయి. ఈ కథలు సాంబశివరావు కథలు (6 సంపుటాలు), శేఖరం కథలు, ఏడుప్రశ్నలు, కొత్త విలువల బ్రతుకు, పోతుకూచి కథలు, ఎదురు ప్రశ్నలు, నవకథంబం, మందారాలు, విక్రమ, వేదప్రియ, హైదరాబాదులో, బ్రతుకుల పతనం పేర్లతో పుస్తక రూపంలో వెలువడ్డాయి. అయన కథలు హిందీ, కన్నడ, తమిళ, రష్యన్, జర్మనీ, ఆంగ్ల భాషల్లోకి అనువదించ బడ్డాయి. ఇతని కథలపై చలం ప్రభావం కనిపిస్తుంది. అయన ఐదు నవలలు వ్రాశాడు. "అన్వేషణ" నవలకు మద్రాసు తెలుగు భాషాసమితి నిర్వహించిన పోటీలో ప్రథమ బహుమతి వచ్చింది. ఆధునికాంధ్రుల సాంఘిక జీవితాన్ని ఈ నవల చక్కగా చిత్రించింది. దీనిని మద్రాసు విశ్వవిద్యాలయం బి.ఎ.లో "ఉపవాచకం"గా నిర్ణయించింది. "ఉదయ కిరణాలు" నవల 1956లో ఆంధ్ర సచిత్రవార పత్రిక నడిపిన పోటీలో ప్రథమ బహుమతి గెలుచుకుంది. ఈ నవల 1967లో రష్యన్ భాషలోకి అనువదించ బడింది. ఏడురోజుల మజిలీ శృంగార రసప్రధానమైన నవల. చలమయ్య షష్టిపూర్తి, నీరజ ఆయన ఇతర నవలలు. పోతుకూచి సాంబశివరావు స్వయంగా నటుడు. నాటకకర్త కూడా. అయన వ్రాసిన హంతకులు నాటకం ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమిచే ఉత్తమ నాటకంగా ఎంపిక కాబడింది. "పల్లె కదిలింది" నాటకం ఆంధ్రదేశం నలుమూలలా ప్రదర్శించ బడింది. దొంగ–దొర, ఇదీ తంతు, ఏడు సున్నాలు, ప్రతి ధ్వనులు, పెళ్ళి పిలుపు, రెండు నాలికలు, అద్దెకొంపలో ఒక నెల, ఒన్ టూ త్రీ ఫోర్, ఏం ప్రేమలో ఏం గొడవలో, అంతరించే అంతరాలు, దీన్ దయాళ్‌గారి దేవుడిలో, సరిహద్దుల్లో, చుట్టాల రభస, అంత్య క్రియలు మొదలైనవి ఇతడు వ్రాసిన ప్రసిద్ధమైన నాటకాలు/నాటికలలో కొన్ని. ప్రతిధ్వనులు అనే నాటికల సంపుటి ప్రచురించాడు. పద్యకవిగా, వచనకవిగా, గేయకవిగా ప్రసిద్ధుడైనాడు. మొదటి పద్య రచన కాలేజీ పోటీలలో బహుమతి గెలుచుకొంది. రాసి–సిరా, అనురాగం – అను – రాగం, సామ్బశివానందలహరి, పోతుకూచీయం, శిఖరాలు, అగ్నినాదాలు, చైతన్య కిరణాలు మొదలైన కవితా సంపుటాలు పదికి పైగా వెలువరించాడు. అనేక కవితా సంకలానాల్లో, కవి సమ్మేళనాల్లో ఆయన పాల్గొన్నాడు. అనేక పత్రికల్లో కవితలు వెలువడ్డాయి. ఇతర భాషా సాహిత్య కవితలను తెలుగులోనికి అనువాదం చేశాడు. చుక్కలు అన్న నూతన "లఘు కవితా ప్రక్రియ"ను ప్రారంభించిన గొప్పతనం ఆయనదే. అనువాదకుడిగా గొప్ప కృషి చేశాడు.ఆలిండియా రేడియో నిర్వహించిన "జాతీయ కవి సమ్మేళనం", గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటైన కవి సమ్మేళనాలలోని ఆంగ్ల కవితలు, కొంకణి, కన్నడ, ఒరియా, మరాఠీ, హిందీ, నేపాలీ కవితలు అనేకం తెలుగులోకి అనువదించాడు. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన "ఆలిండియా అనువాదకుల వర్క్‌షాప్"లో ప్రముఖ పాత్ర వహించాడు. దక్షిణ భారత భాషలకు సంబంధించి సాహిత్య అకాడమీ నిర్వహించిన అనువాదకుల వర్క్‌షాప్‌లలో కూడా పోతుకూచి ప్రముఖంగా నిలిచాడు. అమెరికా రీజనల్ ఆఫీస్ (మద్రాస్) వారికి సంబంధించిన 'వాట్ డూ యు నో అబౌట్ లేబర్' అన్న పుస్తకాన్ని తెలుగులోనికి అనువాదం చేశాడు. నేషనల్ బుక్‌ట్రస్ట్ వారి ఆంగ్ల బాల సాహిత్యాన్ని ఎక్కువ శాతం మేరకు తెలుగు లోకి అనువాదం చేసిన ఘనత ఆయనదే. కన్నడ రచయిత సి.కె.నాగరాజారావు రాసిన ప్రముఖ కన్నడ నాటకం 'సంకోలు బసవన్న' కూడా ఆంధ్రీకరించాడు. హిందీ భాషలో భీమసేన్ నిర్మల్ వ్రాసిన 'హిందీకి– అచ్చీ– కహా నియా'కు అనువాదం వెలువరించాడు. వచన కవితా రీతులను అనువాదాలతో సహా 1977లో ప్రచురించాడు. సాంబశివరావు కార్యక్రమాల నిర్వాహకుని గా పేరు తెచ్చుకున్నాడు.

హైదరాబాదు సాహిత్య సంస్థ నిర్మాణ దక్షుడిగానే కాకుండా "నవ్య సాహితీ సమితి, ఆంధ్ర విశ్వసాహితి" అనే సంస్థలను నెల కొల్పాడు. "అఖిల భారత తెలుగు రచయితల మహాసభ"లను తొలిసారిగా 1960లో హైదరాబాదులో, 1963లో రాజమండ్రిలోన, 1967లో తిరుపతి, 1969,1971లలో తిరిగి హైదరాబాదులోను ఘనంగా నిర్వహించాడు. 1965లో ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలు హైదరాబాదులో నిర్వహించాడు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంకు కార్యదర్శిగా పనిచేసి ఆసంస్థ వజ్రోత్సవాలు విజయ వంతంగా నడిపాడు. మొదటి ప్రపంచ తెలుగు మహాసభల నిర్వాహకులలో ఒకడిగా ఉన్నాడు. ఇతనికి ఇతర సాహిత్య సంస్థలతో సంబంధాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడెమి సభ్యుడిగా, ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడెమి సభ్యుడిగా, ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం సలహా సంఘ సభ్యుడిగా, ఆంధ్ర మహిళాసభ సాహిత్య నిర్వాహక మండలిలో సభ్యునిగా, కేంద్ర సాహిత్య అకాడెమి సలహా సంఘ సభ్యుడిగా సేవలను అందించాడు. 1959లో బరోడాలో జరిగిన అఖిల భారత రచయితల మహాసభలలో పాల్గొన్నాడు. 1961లో మద్రాసులో యునెస్కో ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణ భారతదేశం తరపున పాల్గొన్నాడు. మారిషస్ దీవులలోని ఆంధ్రుల గురించి తెలుసు కోవడానికి, వారితో సాంస్కృతిక సంబంధాలను నెలకొల్పడానికి మారిషస్ సందర్శించాడు. సంపాదకునిగా, జర్నలిస్టుగా తనదైన ముద్ర వేశాడు. విశ్వరచన, విశ్వ, యూనిలిట్ మొదలైన పత్రికలను నడిపాడు. యువ కవులను, రచయితలను ప్రోత్సహించాడు. దక్కన్ క్రానికల్ ఆంగ్ల దినపత్రికలో 'ది తెలుగు వరల్డ్' అనే శీర్షికతో తెలుగు సంస్కృతి సాహిత్యాలపై అనేక వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రతిక (దినపత్రిక) లో 'న్యాయం', 'చట్టం' గురించి సామాన్యులకు అర్ధమయ్యేలా అందరికీ న్యాయం అనే శీర్షికతో పలు వ్యాసాలు వ్రాశాడు. ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ ప్రచురించే నాట్యకళ మాస పత్రికకు సహాయ సంపాదకత్వం వహించాడు. ఏ.పి.టైమ్స్ ఆంగ్ల పత్రికలో దాదాపు సంవత్సరం పైగా వివిధ సాహిత్య విషయాలు, సభలు, సమావేశాలు గురించి రిపోర్టింగ్ చేశాడు. 'సిటిజన్స్ ఈవినింగ్' అనే పత్రిక ద్వారా వారం వారం జ్యోతిష ఫలితాలు ఆంగ్లంలో ప్రచురించాడు.

## విజయవాడ లోక్ భవన్ లో 'ఎట్ హోం'... హాజరైన చంద్రబాబు, పవన్, లోకేశ్

77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్. అబ్దుల్ నజీర్ విజయవాడలోని లోక్ భవన్‌లో 'ఎట్ హోమ్' కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సాంప్రదాయ తేనీటి విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ తదితరులు హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజ్యాంగ అధిపతులు, పరిపాలన, న్యాయవ్యవస్థకు చెందిన ప్రముఖులు ఒకేచోట చేరడంతో ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ఆయన అర్ధాంగి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమం ప్రారంభంలో పోలీస్ బ్యాండ్ బృందం జాతీయ గీతాన్ని ఆలపించగా, ఆహూతులందరూ గౌరవ వందనం సమర్పించారు. ఈ వేడుకలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, పలువురు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ సహా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.అనంతరం గవర్నర్, ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వేదికపై నుంచి కిందకు వచ్చి ఇతర అతిథులతో కలిసిపోయారు. స్వాతంత్ర్య సమరయోధులతో ప్రత్యేకంగా ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పద్మ పురస్కార గ్రహీతలు, కళాకారులు, క్రీడాకారులతో ఆత్మీయంగా పలకరించారు. నేతల మధ్య సరదా సంభాషణలతో లోక్ భవన్ ప్రాంగణమంతా ఆహ్లాదకర వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా లోక్ భవన్‌ను విద్యుత్ దీపాల అలంకరణలతో సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. రాజ్యాంగబద్ధమైన పదవుల్లో ఉన్న అధిపతులంతా ఒకేచోట చేరిన ఈ కార్యక్రమం, రాష్ట్రంలో పరిపాలన సామరస్యాన్ని ప్రతిబింబించింది. గత ఏడాది కాలంలో రాష్ట్రం సాధించిన ప్రగతి, గణతంత్ర స్ఫూర్తి గురించి పలువురు ప్రముఖులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య దాదాపు గంటన్నర పాటు సాగిన ఈ 'ఎట్ హోమ్' కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది.

# ఎర్రకోటపై మువ్వన్నెల రెపరెపలు

ఢిల్లీ : గణతంత్ర వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంగరంగ వైభవంగా సాగాయి. రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము.. ముఖ్య అతిథులతో కలిసి సంప్రదాయ 'రాష్ట్రపతి బగ్గీ'లో కర్తవ్య పథ్కు చేరుకున్నారు.జాతీయ జెండాను ఆవిష్కరిం చిన అనంతరం, 21 గన్ సెల్యూట్తో గౌరవ వందనం స్వీకరించారు. ఈ ఏడాది యూరోపి యన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా. యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించిం ది. అలాగే ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పా ల్గొన్న ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్రెర్ లేయెన్ భారతీయత ఉట్టిపడేలా డ్రెస్ ధరించారు. ప్రధాని మోదీ ప్రకాశవంతమైన ఎరుపు, పసుపు, ఉదా. ఆకుపచ్చ రంగులు కలగలిసిన తలపాగాను ధరించారు. జరీతో నేసిన బంగారు రంగు మోటిఫ్లతో అది ఆకర్ష ణీయంగా కనిపించింది. ఈ రాజస్థానీ సంప్ర దాయ తలపాగా.. పండగ వాతావరణాన్ని ప్ర తిబింబించింది. మరోవైపు ఉర్సులా.. మెరూన్ రంగులో గోల్డ్ డిజైన్ చేసిన డ్రెస్ ధరించారు. ఈ వస్త్రధారణతో ఈ వేడుక కు తగ్గట్టుగా ! ఆమెలో భారతీయ సంప్రదాయం ఉట్టిపడింది. ఆమె సాధారణంగా ధరించే ప్యాంట్సూ టస్కు భిన్నంగా ఈ దుస్తులు వేసుకున్నారు. ఐరోపా సమాఖ్యకు ఉర్సులా తొలి మహిళా అధ్యక్షురాలు.

**ఆకట్టుకున్న సిందూర్**

'ఆపరేషన్ సిందూర్'లో వాడిన పలు స్వదేశీ ఆయుధ వ్యవస్థల ప్రదర్శన ఈ సారి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తొలిసారి బ్యాటిల్ ఆరే ఫార్మాట్'లో మన సైన్యం ఈ కవాతు లో పాల్గొంది. అంటే యుద్ధ క్షేత్రంలో పాల్గొంటున్నట్లుగా మన ఆయుధాలు, నిఘా వ్యవస్థలు, బలగాలను ఈ పరేడ్లో ప్రదర్శించారు. 'ఆపరేషన్ సిందూర్' థీమ్తో రూపొందించిన భారత సైన్యం శకటం మరింత ఆకట్టుకుంది. త్రివిధ దళాల సమన్వయం ఎంత శక్తిమంతంగా ఉంటుందో చాటిచెప్పేలా దీన్ని రూపొందించారు. బ్రహ్మోస్, ఆకాశ్ ఆయుధ వ్యవస్థలు, 300 కి.మీ. దూరం వరకు లక్ష్యాలను ఛేదించగలిగే 'సూర్యాస్త్ర' రాకెట్ లాంచర్ వ్యవస్థ, యుద్ధట్యాంకు అర్జున్ వంటివి ఈ పరేడ్లో ప్రదర్శించారు. కొత్తగా ఏర్పడిన భైరవ్ లైట్ కమాండో బెటాలియన్, శక్తిబన్ రెజిమెంట్, రెండు మూపురాల ఒంటెలు, జన్స్కార్ గుర్రాలు వంటివి తొలిసారిగా కవాతులో పాల్గొన్నాయి.

# రిపబ్లిక్ డే పరేడ్ దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక: ప్రధాని మోదీ

77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు దేశరాజధాని ఢిల్లీలో అంబరాన్నంటాయి. కర్తవ్యపథ్‌లో జరిగిన అద్భుతమైన పరేడ్ ముగిసిన అనంతరం, ఈ వేడుకలు "దేశ ప్రతిష్ఠకు శక్తిమంతమైన ప్రతీక" అని ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. ఈ మేరకు సోమవారం ఆయన సోషల్ మీడియాలో తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ వేడుకల ద్వారా భారతదేశ ప్రజాస్వామ్య బలం, సాంస్కృతిక వారసత్వ సంపద, దేశాన్ని ఏకతాటిపై నిలిపే ఐక్యత ప్రదర్శితమయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంతో, గర్వంతో జరుపుకుందని ప్రధాని తెలిపారు. "గణతంత్ర దినోత్సవ పరేడ్, భారతదేశ అద్భుతమైన భద్రతా వ్యవస్థను ప్రదర్శించింది. ఇది మన దేశ సంసిద్ధత, సాంకేతిక సామర్థ్యం, పౌరులను రక్షించడంలో మనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని మోదీ మరో పోస్ట్‌లో వివరించారు. మన భద్రతా దళాలు నిజంగా దేశానికి గర్వకారణమని ఆయన కొనియాడారు.పరేడ్ ప్రారంభానికి ముందు, ప్రధాని మోదీ జాతీయ యుద్ధ స్మారకాన్ని సందర్శించి, దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడంతో గణతంత్ర వేడుకలు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ ఏడాది యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా, యూరోపియన్ కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ పరేడ్‌లో భారత సైన్యం తొలిసారిగా 'బ్యాటిల్ అర్రే' ఫార్మాట్‌లో తమ యుద్ధ నైపుణ్యాలను ప్రదర్శించింది. స్వదేశీ ఆయుధాలు, క్షిపణి వ్యవస్థలతో పాటు, వివిధ రాష్ట్రాలు, మంత్రిత్వ శాఖలకు చెందిన శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు కర్తవ్యపథ్‌లో కనువిందు చేశాయి. ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా ప్రధాని మోదీ పరేడ్ ముగిశాక ప్రోటోకాల్‌ను పక్కనపెట్టి కర్తవ్యపథ్‌లో నడిచారు. ఆయన చాలా దూరం నడుస్తూ, ఇరువైపులా ఉన్న ప్రేక్షకులకు అభివాదం చేశారు. ప్రధానిని చూసిన ప్రజలు 'భారత్ మాతా కీ జై', 'మోదీ–మోదీ' నినాదాలతో హోరెత్తించారు. చేతిలో త్రివర్ణ పతాకాలు పట్టుకుని, ఉత్సాహంగా ఆయనకు స్వాగతం పలికారు. చిన్నారులు కుర్చీలపైకి ఎక్కి మరీ ప్రధానిని చూసేందుకు ఆసక్తి చూపారు. కొంత దూరం నడిచిన తర్వాత, ప్రధాని తన వాహనంలోకి ఎక్కి ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. రాజస్థానీ సంప్రదాయ తలపాగా, నెమలి ఈకల అలంకరణతో మోదీ తన ప్రత్యేకమైన వస్త్రధారణతో మరోసారి ఆకట్టుకున్నారు.

# అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర వేడుకలు అద్భుతం

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో తొలిసారిగా నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా జరిగాయని, ఈ కార్యక్రమం రాష్ట్ర భవిష్యత్ లక్ష్యాలకు అద్దం పట్టిందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన సోమవారం తన స్పందనను తెలియజేశారు.నేలపాడులోని పరేడ్ మైదానంలో జరిగిన ఈ వేడుకల్లో పాల్గొనడం ఎంతో ఆనందాన్నిచ్చిందని పవన్ పేర్కొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న 22 శకటాలు రాష్ట్ర ప్రగతిని చక్కగా ప్రతిబింబించాయని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి సకల సౌకర్యాలతో విశ్వనగరంగా అభివృద్ధి చెందాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు వివరించారు. ఈ వేడుకల వేదికపై నుంచి గవర్నర్ అబ్దుల్ నజీర్ చేసిన ప్రసంగం రాష్ట్ర భవిష్యత్తుకు మార్గనిర్దేశం చేసిందని కొనియాడారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాభివృద్ధిని ముందుకు తీసుకువెళతామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తమ కూటమి ప్రభుత్వం వేసే ప్రతి అడుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మరోసారి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవ వేడుకలు

- మొదటి పేజి తరువాయి

వేడుకల అనంతరం గవర్నర్ అబ్దుల్ నజీర్ రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రభుత్వం పది సూత్రాల ప్రణాళికతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సామాజిక పెన్షన్లకు అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చి 63 లక్షల మందికిపైగా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చుతున్నట్లు వెల్లడించారు. 'దీపం' పథకం ద్వారా పేద మహిళలకు గ్యాస్ సిలిండర్లు అందిస్తూ ఆర్థిక భారం తగ్గించామని తెలిపారు.ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, 20 లక్షల ఉద్యోగాల లక్ష్యంతో ప్రణాళికలు అమలు చేస్తున్నామని గవర్నర్ చెప్పారు. నీటి భద్రతను ప్రధాన విధానంగా తీసుకుని పోలవరం సహా అన్ని సాగునీటి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం 'పొలం పిలుస్తోంది', 'రైతన్న మీ కోసం' వంటి కార్యక్రమాల ద్వారా నేరుగా మద్దతు అందిస్తున్నామని పేర్కొన్నారు.రవాణా రంగంలో రోడ్డు, రైల్వే, జల రవాణాకు సమాన ప్రాధాన్యం ఇస్తూ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని, గత ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని పూడ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధితో పాటు విశాఖను ఎకనామిక్ జోన్‌గా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. విద్యుత్ రంగంలో ట్రూ డౌన్ చార్జీల అమలుతో వినియోగదారులపై భారం తగ్గించామని వివరించారు.

ఎంఎస్ఎంఈల ప్రోత్సాహం, ప్లగ్ అండ్ ప్లే విధానం, టూరిజం పాలసీ 202429 అమలు, స్వచ్ఛ ఆంధ్ర సేఫ్ ఆంధ్ర కార్యక్రమాలు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ, ఏఐ టెక్నాలజీపై దృష్టి వంటి అంశాలను గవర్నర్ ప్రస్తావించారు. 2047 'స్వర్ణ ఆంధ్ర' విజన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, భవిష్యత్తు అవసరాల దృష్ట్యా విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైల్ ప్రాజెక్టులపై కూడా దృష్టి పెట్టినట్లు తెలిపారు.మొత్తంగా అమరావతిలో తొలిసారి నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలు రాష్ట్రానికి కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టుగా, అభివృద్ధి, సంక్షేమాలపై ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబించేలా నిలిచాయి.

## కలిసికట్టుగా పనిచేస్తే దేశంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి

ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీస్తు కరుణాలయం (లూథరన్ చర్చి) ప్రతిష్టా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి నూతన చర్చిని ప్రారంభించడంతో పాటు, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం చర్చి ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "దేవుడు మనకు పరీక్షలు పెడతాడు. కానీ, ఆ పరీక్షలను జయించే శక్తిని కూడా ఆయనే మనకు ప్రసాదిస్తాడు. ఎవరూ ఊహించని విధంగా ఈ మందిరాన్ని పునర్నిర్మించుకోవడం గొప్ప విషయం. కష్టాల్లో ఉన్న మన తోటివారిని ఆదుకోవడం, వారికి అండగా నిలవడం మనందరి బాధ్యత" అని ఉద్బోధించారు. ఏడాదిలోపే చర్చి నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న సంకల్పం నెరవేరిందని, పట్టుదలతో పనిచేసిన పునర్నిర్మాణ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. చేయి చేయి కలిపితే ఏదైనా సాధించవచ్చనడానికి ఈ నిర్మాణమే ఒక ఉదాహరణ అని కొనియాడారు. ఈ మందిర నిర్మాణంలో పాలుపంచుకునే అవకాశం దేవుడు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.

ఈ రోజుల్లో చిన్న చిన్న విషయాలకే యువత, విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. "పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని కొందరు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇది చాలా బాధాకరం. దేవుడు పెట్టే పరీక్షలను సంకల్ప బలంతో జయించాలి" అని ఆయన హితవు పలికారు. తన రాజకీయ జీవితాన్ని ఉదాహరణగా చూపుతూ, "2019లో మంగళగిరిలో పోటీ చేసి ఓటమి పాలయ్యాను. అయినా నేను భయపడలేదు. మరింత కసితో పనిచేసి ప్రజలకు దగ్గరయ్యాను. ఓటమిని ఒక పరీక్షగా స్వీకరించి ముందుకు సాగాను" అని గుర్తుచేశారు. కులాలు, మతాలు వేరైనా అందరం కలిసికట్టుగా ముందుకు సాగుతూ కష్టాలను ఎదుర్కొందామని, దేవుడి ఆశీస్సులతో మంగళగిరిని అభివృద్ధి చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, గుంటూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, ఏపీఐఐసీ డైరెక్టర్ కనికళ్ల చిరంజీవి, ఏఈఎల్సీ అడ్మినిస్ట్రేటర్ పి.యస్ జోసఫ్, రైట్.రెవరెండ్ డాక్టర్ ఎస్.జే బాబూరావు, రెవరెండ్ డాక్టర్ కొడాలి విజయ్, రెవరెండ్ జే.ఏసురత్నం, సంఘ పెద్దలు, పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి అందరితో కలిసి ఫోటోలు దిగారు.

## బీసీ కార్డు వాడినంత మాత్రాన అమాయకుడైపోతాడా?

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిన కల్తీ మద్యం కేసులో వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేశ్ బెయిల్ పై విడుదలైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనపై ప్రస్తుత మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బెయిల్‌పై బయటకు వచ్చిన తర్వాత... తాను తప్పు చేయలేదని, ఏ ప్రమాణానికైనా సిద్ధమని జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలపై సుభాష్ స్పందిస్తూ... "కేసులో అడ్డంగా దొరికిపోయి... దొంగ ప్రమాణాలు చేస్తే ఎలా?" అని ప్రశ్నించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జోగి రమేశ్ మంత్రిగా ఉండి, వీధి రౌడీలా వ్యవహరించారని మండిపడ్డారు. బెయిల్‌పై విడుదలైన తర్వాత ఏ ప్రమాణానికైనా సిద్ధమని చెప్పడంపై వాసంశెట్టి సుభాష్ ఫైర్ అయ్యారు. "కల్తీ మద్యంతో పాటు అగ్రిగోల్డ్ కేసులో కూడా సమాధానం చెప్పాలి" అని డిమాండ్ చేశారు. బీసీ కార్డు వాడినంత మాత్రాన జోగి రమేశ్ అమాయకుడైపోతాడా అని నిలదీశారు. వైసీపీ చేసిన పాపాలకు దేవుడు వారిని 11 సీట్లకే పరిమితం చేశాడని సుభాష్ విమర్శించారు. జోగి రమేశ్ 83 రోజుల పాటు జైలులో ఉన్నారని, 8+3=11 అవుతుందని ఎద్దేవా చేశారు.

## చిన్నారి ప్రాణాలు తీసిన చైనా మాంజా

చైనా మాంజా కారణంగా మరో విషాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో ఐదేళ్ల బాలిక మాంజా కారణంగా ప్రాణాలు కోల్పోయింది. మేడ్చల్ జిల్లా ఖాజీపల్లి నుంచి తండ్రితో పాటు ఇద్దరు కుమార్తెలు ద్విచక్ర వాహనంపై కూకట్‌పల్లికి వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. వివేకానందనగర్ హైవే వద్ద చైనా మాంజా బాలిక నిష్విక మెడకు చుట్టుకుంది. దాంతో ఆమె కిందపడిపోయింది. తీవ్ర గాయం కావడంతో బాలిక అక్కడకక్కడే మృతి చెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.చైనా మాంజా సాధారణ నూలు దారం కాదు. ఇది నైలాన్ లేదా సింథటిక్ పదార్థంతో తయారవుతుంది. దానిపై గాజు ముక్కల పొడిని పూస్తారు. ఈ దారం పక్షుల రెక్కలను, మనుషుల నరాలను కోసేంత ప్రమాదకరంగా ఉంటుంది. ఇది తెగిపోయి ఎక్కడైనా చిక్కుకుంటే ప్రాణాంతకంగా మారుతుంది. తెలంగాణ ప్రభుత్వం చైనా మాంజా అమ్మకాలపై నిషేధం విధించినప్పటికీ, కొందరు రహస్యంగా విక్రయిస్తున్నారు.

## భారత్‌తో మాది చారిత్రక బంధం

భారత్ 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, భారత ప్రభుత్వానికి, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అత్యంత పురాతన, అతిపెద్ద ప్రజాస్వామ్య దేశాలుగా అమెరికా, భారత్‌ల మధ్య చారిత్రాత్మక బంధం ఉందని ఆయన కొనియాడారు. సోమవారం ట్రంప్ సందేశాన్ని భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పంచుకుంది. "మీ 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమెరికా ప్రజల తరపున భారత ప్రభుత్వానికి, ప్రజలకు నా హృదయపూర్వక అభినందనలు" అని ట్రంప్ తన సందేశంలో పేర్కొన్నారు.అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో కూడా భారత ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రానున్న ఏడాదిలో ఉమ్మడి లక్ష్యాల సాధనకు కలిసి పనిచేయడానికి ఎదురుచూస్తున్నట్లు ఆయన ఆకాంక్షించారు. "రక్షణ, ఇంధనం, కీలక ఖనిజాలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ రంగాల్లో మన మధ్య బలమైన సహకారం ఉంది. క్వాడ్ వేదికగా బహుళస్థాయి భాగస్వామ్యంతో ఇరు దేశాలకు, ఇండో–పసిఫిక్ ప్రాంతానికి ప్రయోజనం చేకూరుతోంది" అని రూబియో తన ప్రకటనలో వివరించారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి, దేశం సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజుకు గుర్తుగా ప్రతి ఏటా జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటారు. రాజ్యాంగ విలువలను, ప్రజాస్వామ్య సంప్రదాయాలను చాటుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ పరేడ్, దేశవ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తారు.

## భారత్, ఈయూ మధ్య చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం..తగ్గనున్న కార్ల ధరలు!

విజయవంతమైన భారత్... ప్రపంచాన్ని మరింత స్థిరంగా, సుసంపన్నంగా, సురక్షితంగా మారుస్తుందని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ అన్నారు. భారత్ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, భారత్‌తో చరిత్రాత్మక వాణిజ్య ఒప్పందం ఖరారు కానున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. మూడు రోజుల పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చిన ఆమె, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టాతో కలిసి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.రేపు ప్రధాని మోదీతో జరగనున్న శిఖరాగ్ర సమావేశంలో భారత్, 27 దేశాల యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఫ్టీూ)పై చర్చలు ముగిసినట్లు అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఒప్పందాన్ని "అన్ని ఒప్పందాలకూ తల్లిలాంటిది" (ఎశ్రేష్ట్రవతీ శీట ఖశ్రీశ్రీ ఎమ్మశ్రీం) అని, "చరిత్రాత్మక ఒప్పందం" అని ఉర్సులా గతంలో అభివర్ణించారు. ఈ ఒప్పందం ద్వారా దాదాపు 200 కోట్ల జనాభాతో కూడిన అతిపెద్ద మార్కెట్ ఏర్పడుతుందని, ఇది ప్రపంచ జీడీపీలో దాదాపు నాలుగో వంతు అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్... భారత్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉంది. 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఇరుపక్షాల మధ్య వస్తు వాణిజ్యం 135 బిలియన్ డాలర్లుగా నమోదైంది. ఈ వాణిజ్య ఒప్పందం కోసం 2007లో చర్చలు ప్రారంభమైనా, 2013లో నిలిచిపోయాయి. 2022లో ఈ చర్చలను తిరిగి ప్రారంభించారు.

ఈ ఒప్పందంలో భాగంగా యూరప్ నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను భారీగా తగ్గించడానికి భారత్ అంగీకరించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 110శాతం వరకు ఉన్న పన్నును తొలుత 40 శాతానికి, ఆ తర్వాత దశలవారీగా 10 శాతానికి తగ్గించనున్నట్లు సమాచారం. ఇది వోక్స్‌వ్యాగన్, మెర్సిడెస్ బెంజ్, బీఎండబ్ల్యూ వంటి లగ్జరీ కార్ల కంపెనీలకు భారత మార్కెట్‌లో ప్రవేశాన్ని మరింత సులభతరం చేస్తుంది. దీంతో భవిష్యత్తులో యూరప్ కార్ల ధరలు గణనీయంగా తగ్గే అవకాశం ఉంది.

# ప్రజల సంక్షేమమే చింతమనేని లక్ష్యం

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 25:
తెలుగుదేశం పార్టీ సంక్షేమం కోసం అకుంఠిత దీక్షతో పని చేస్తూ ప్రజల సంక్షేమమే పరమావధిగా సేవలందిస్తున్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ను ఆదివారం భట్టిప్రోలు తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు. ఘనంగా ఎమ్మెల్యే ప్రభాకర్ నుసత్కరించారు. వినూత్న సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించే ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.స్వపక్షమైనా,విపక్షమైనా తాను చెప్పాలనుకున్న విషయాన్ని ఖచ్చితంగా చెప్పే స్వభావం చింతమనేని ప్రభాకర్ కు ఉండటం విశేష మన్నారు.ప్రజలు కష్టాల్లో ఉంటే వారిని ఆదుకోవడంలో ఎమ్మెల్యే ప్రభాకర్ చూపించే శ్రద్ధ ప్రశంసనీయమని భట్టిప్రోలు టిడిపి నాయకులు పేర్కొన్నారు. దెందులూరు నియోజకవర్గం లో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను కలిసిన వారిలో భట్టిప్రోలు మండల పరిషత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ యడ్ల జయశీల రావు, కంభం సుధీర్,సువ్వ బాబురావు,కసుకుర్తి నెహ్రూ,కంకణాల రాజేష్,గొట్టిపాటి మహేష్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

# పోలీసు పరెడ్ గ్రౌండ్ లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### -ప్రత్యేక అకర్షణగా నిలచిన పోలీస్ బలగాల కవాతు-కవాతు ప్రశంచించిన జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ







నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 26 : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని పోలీసు పరెడ్ గ్రౌండ్ నందు సోమవారం నిర్వహించిన 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని, పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల మరియు పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల ఐఏఎస్ కు పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఎగురవేశారు. పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లు కలసి పల్నాడు జిల్లా (డి ఏ ఆర్), హోంగార్డు మరియు అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాదినేని కృష్ణ సారథ్యంలో నిర్వహించిన పోలీస్ బలగాల కవాతును వీక్షించి, తదుపరి కవాతులో పాల్గొన్న బలగాలను ప్రత్యేక వాహనం ద్వారా పరిశీలించారు.నాటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, గుండెల నిండా దేశభక్తి నింపుకుని, సగర్వంగా తలలు పైకెత్తి భరతమాత గొప్పదనాన్ని చాటిచెప్పుతూ, ప్రజల స్వేచ్ఛ మరియు స్వతంత్ర్యాలను పరిరక్షించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని తెలిపే విధంగా సాగిన పోలీస్, (ఎన్ సి సి) మరియు స్కౌట్స్ బలగాల కవాతు చూపరులను ఆకట్టుకుంది.గణతంత్ర వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలచిన పోలీస్ బలగాల కవాతును మెచ్చుకున కవాతు పర్యవేక్షకుడు ఏఆర్ ఇన్స్పెక్టర్ సాదినేని కృష్ణ ని, జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ లు ప్రత్యేకంగా అభినందించి, కవాతులో పాల్గొన్న పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసినారు. తదనంతరం జిల్లా కలెక్టర్ బ్రిటిష్ వారి బానిస సంకెళ్ళ నుండి భారత దేశం స్వాతంత్ర్యం పొంది గణతంత్ర రాజ్యంగా అవతరించడానికి కృషి చేసిన నాటి వీరుల త్యాగాల గురించి, వారి ఆశయాల గురించి వివరించి, వారి ఆశయాల నెరవేర్పునకై మన కర్తవ్యాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా పోలీసు జాగిలాల ప్రదర్శన అద్భుత పరిచింది. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతమూ అహ్లాదపరిచాయి. తదనంతరం ఆయా ప్రభుత్వ శాఖల వారు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శనను తిలకించిన అనంతరం, ఆయా శాఖలలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపరచిన వారికి ప్రశంసాపత్రాలు అందజేసినారు.

ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ తో పాటు జిల్లా అదనపు ఎస్పీలు జె వి సంతోష్, వి. సత్తిరాజు ఇతర పోలీస్ అధికారులు, ప్రభుత్వ అధికారులు,సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి26:--
77వ గణతంత్ర దినోత్సవం వేడుకలు పురస్కరించుకొని కారంపూడి శివారులోని శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో ప్లాంట్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలను సోమవారం నిర్వహించారు. అనంతరం ప్లాంట్ ఇంచార్జ్ రాజేంద్రప్రసాద్ శ్రీ చక్ర సిమెంట్ కర్మాగారంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకమును ఆవిష్కరించారు. కర్మాగారంలో పనిచేస్తున్న సిబ్బందికి గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మనల్ని మనం పాలించుకునేందుకు రూపొందించుకున్న రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం అంటారని ఆయన పేర్కొన్నారు. ఈ వేడుకలను రెండు తెలుగు రాష్ట్రం మొత్తం ఈ రోజునా ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. అనంతరం సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ విభాగాల అధిపతులు, కార్మికులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఎంపీడీవోగా గంట శ్రీనివాస్ రెడ్డికి ప్రశంస

### గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ కృతికా శుక్ల చేతులమీదుగా పురస్కారం




పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి26:--
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్నాడు జిల్లా నరసరావుపేటలో నిర్వహించిన అధికారిక వేడుకల్లో ఉత్తమ సేవలందించిన ఎంపీడీవోగా గంట శ్రీనివాస్ రెడ్డిని జిల్లా కలెక్టర్ కృతికా శుక్ల ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె చేతులమీదుగా గంట శ్రీనివాస్ రెడ్డికి ప్రశంసా పత్రాన్ని అందజేశారు.గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో ప్రభుత్వ పథకాల అమలు, సంక్షేమ కార్యక్రమాల నిర్వహణ, పరిపాలనా పనుల్లో సమర్థవంతమైన సేవలందించినందుకు ఆయనను ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. మండల స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేసినందుకు ఈ గుర్తింపు లభించిందని పేర్కొన్నారు.ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా ఎంపీడీవో గంట శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

# సాగర్ జలాల వృథాను వెంటనే అరికట్టాలి

### ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 26 : నరసరావుపేట మండలం రావిపాడు గ్రామం వద్ద గోవిందాపురం మేజర్ పరిధిలోని మైనర్ కాలువలో ఏర్పడిన లీకుల కారణంగా సాగర్ జలాలు వృథాగా నరసరావుపేట పట్టణ రోడ్లపై ప్రవహిస్తున్నాయని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం రావిపాడు గ్రామం సమీపంలో ఏర్పడిన లీకులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే, అక్కడి పరిస్థితిని చూసి వెంటనే ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కాలువ గట్టుల వద్ద పగుళ్లు ఏర్పడి భారీగా నీరు బయటకు వెళ్లిపోతుండటంతో రైతులకు చేరాల్సిన సాగునీరు వృథా అవుతోందని ఆయన పేర్కొన్నారు. ఇలా నీరు వృథా కావడం వల్ల పంటలకు నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని, వెంటనే మరమ్మతులు చేపట్టి కాలువను పటిష్ఠంగా తీర్చిదిద్దాలని అధికారులను సూచించారు. సాగర్ జలాలు ప్రతి రైతుకు సక్రమంగా అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించి పనులు



వేగవంతం చేయాలని అయన తెలిపారు. ప్రస్తుతం రబీ పంటలు కీలక దశలో ఉన్న నేపథ్యంలో నీటి వృథాను ఏమాత్రం సహించబోమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే లీకులు మూసివేసి నీటి ప్రవాహాన్ని నియంత్రించాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు

# నరసరావుపేటలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి
జనవరి 26 : భారత రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతూ, 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం నాడు నరసరావుపేట నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రధాన పార్టీ కార్యాలయాల్లో మరియు ప్రభుత్వ కార్యాలయాలలో మువ్వన్నెల జెండాను ఎగురవేసి, జాతీయ పతాకానికి వందనం సమర్పించారు. నరసరావుపేట పట్టణంలోని పలు కీలక ప్రాంతాల్లో ఎమ్మెల్యే ఉత్సాహంగా పాల్గొని దేశ భక్తిని చాటారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ శ్రేణులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే. నరసరావుపేట నియోజకవర్గ టిడిపి కార్యాలయ పార్టీ కార్యకర్తల మధ్య జెండా ఆవిష్కరణ. అనంతరం మున్సిపల్ కార్యాలయం, ఎంపీడిఓ కార్యాలయం, (ఎండిఓ ఆఫీస్), మండల అభివృద్ధి ఆకాంక్షిస్తూ జాతీయ పతాక ఆవిష్కరణ. తదుపరిప్రభుత్వ వైద్యశాల వైద్య సేవలు అందిస్తున్న సిబ్బంది నడుమ గౌరవ వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకుంటూ అభివృద్ధి పథంలో సాగుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ



అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు.భారత మాతకు జై అని నినాదాలు చేశారు జై హింద్.







01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# మహా నాయకుడు బాబు జగజ్జీవన్ రామ్ చిరస్మరణీయులు -: ఎమ్మెల్యే ఆనందబాబు



భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 26: భారతదేశ మాజీ ఉప ప్రధాని, మహానాయకుడు బాబు జగజీవన్ రామ్ చిరస్మరణీయులని మాజీ మంత్రి వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. సోమవారం మండలంలోని వెల్లటూరు ఉత్తర దళితవాడ లో బాబు జగన్ జీవన్ రామ్ కాంశ్య విగ్రహంను ఎమ్మెల్యే ఆనందబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద బాబు మాట్లాడుతూ, బాబు జగజీవన్ రామ్ సామాజిక న్యాయం, సమానత్వం,దళితుల అభ్యున్నతికి చేసిన సేవలు దేశ చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు ఆయన చేసిన కృషి నేటి తరానికి మార్గదర్శకమన్నారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం నాయకులు పూలమాలలు సమర్పించి మహానాయకుడికి ఘన నివాళుల ర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త వేములపల్లి రవికిరణ్, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ మోటూరు పుణ్య శ్రీనివాసరావు, వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి,కొల్లూరు మాజీ ఎంపీపీ డాక్టర్ కనకాల మధుసూధన ప్రసాద్,కాట్రగడ్డ నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ వాకా వెంకటనారాయణ, వేములపల్లి జగన్నాథరావు, దళితవాడ సంఘ పెద్దలు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



# బాపట్ల మార్కెట్ యార్డ్‌లో 77గణతంత్ర దినోత్సవ వేడుకలు

పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 26:

మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కే భూపతి రావు, ఉన్నతాధికారులు రమేష్ బాబు,సెక్రెటరీ సిహెచ్ జ్యోతిర్మయ జెండా ను ఆవిష్కరించారుమార్కెట్ యార్డ్ ప్రాంగణంలో పాలకమండలి సభ్యులు, అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు జాతీయ గీతాలాపనతో బాటు జెండాకు వందనం సమర్పించారు

దేశ స్వాతంత్రం, రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత రైతుల సంక్షేమం కోసం మార్కెట్ యార్డ్ చేస్తున్న కృషి గురించి మార్కెట్ యార్డ్ వైస్ ప్రెసిడెంట్ భూపతిరావు ప్రసంగిస్తారు.

వేడుకల అనంతరం అక్కడకు వచ్చిన రైతులకు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో స్టాప్ సూపర్వైజర్లు, రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి జనవరి 26 : నరసరావుపేటలోని జనసేన పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల మండల అధ్యక్షుడు, రొంపిచర్ల మార్కెట్ యార్డు ఉపాధ్యక్షుడు అచ్చుల సాంబశివరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అచ్చుల సాంబశివరావు మాట్లాడుతూ అందరికీ 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవిస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో మంచి పరిపాలన కొనసాగుతోందని తెలిపారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడిపంటలతో రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తిరుమల శెట్టి శ్రీనివాస్ రావు, అద్రూఫ్, చిందుకూరి శ్రీనివాస్ రావు, నక్క ఘోష్, ఆళ్ల శ్రీనివాస్ రావు, రాజభరత్, కృష్ణంశెట్టి ఏడుకొండలు, ప్రసన్నకుమార్, తెడ్ల వెంకటేశ్వర్లు, మహబూబ్ సుభాని, గురజాల వాసు, ఖాజా వలి, బాషా, శ్రీకాంత్, అడపాల శేషు, మిరియాల సోము, కటికల రమణయ్య, సత్యనారాయణ, జడా నాని, బొడ్డుపటి శేషయ్య, దరియవాలి, మల్లెపూల దుర్గకుమారి, అంబటి రేణుక, జడా శ్రావణి, జక్కం నిర్మలా తదితరులు పాల్గొన్నారు.

# హోరాహోరీగా 'మట్టిలో మల్లయుద్ధం'

## విజేతలకు 'ఆంధ్రా కేసరి' గాద ప్రదానం

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 26 : చిలకలూరిపేట : అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వేదికగా జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి మట్టిలో మల్లయుద్ధం పోటీలు రెండో రోజు అత్యంత ఉత్సాహంగా సాగాయి. ఆంధ్రప్రదేశ్ ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ సహకారంతో పల్నాడు జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ క్రీడలు జరుగుతున్నాయి. పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి పి. మావో శ్రీనివాసరావు పహిల్వాన్ మరియు కమిటీ సభ్యుల ప్రత్యేక ఆహ్వానం మేరకు శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి రెండో రోజు పోటీలను ప్రారంభించారు.

**క్రీడను పునరుజ్జీవింపజేయడం అభినందనీయం: మర్రి రాజశేఖర్**

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ మాట్లాడుతూ, రాజుల కాలంలో ఎంతో వైభవంగా వెలిగిన మల్లయుద్ధం ప్రస్తుతం సినిమాలకు మాత్రమే పరిమితం కావడం విచారకరమన్నారు. ఇటువంటి తరుణంలో ఈ ప్రాచీన క్రీడను తిరిగి వెలుగులోకి తీసుకురావాలనే సంకల్పంతో చిలకలూరిపేటలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం గొప్ప విషయమని కొనియాడారు. మట్టిలో మల్లయుద్ధం ద్వారా యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలించి, వారిలోని నైపుణ్యాన్ని వెలికితీయడానికి నిర్వాహకులు పడుతున్న శ్రమ అభినందనీయమని అన్నారు. చిలకలూరిపేటలో సాప వీర రాఘవులు బృందం కత్తి సాము, కర్ర సాము వంటి క్రీడలను ప్రదర్శిస్తూ మన సంస్కృతిని కాపాడుతున్నారని, అదే స్ఫూర్తితో ఇప్పుడు మల్లయుద్ధాన్ని కూడా బతికించుకోవాలని తెలిపారు.

**ఘనంగా విజేతల సత్కారం**

రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన మహిళా మరియు పురుష క్రీడాకారులు ఈ పోటీల్లో తమ ప్రతిభను చాటారు. పోటీల అనంతరం విజేతలకు ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ చేతుల మీదుగా బంగారు, వెండి, రజత పతకాలతో పాటు ప్రతిష్టాత్మకమైన 'ఆంధ్రా కేసరి' గాదను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మావో శ్రీను పహిల్వాన్, పేరుబోయిన వెంకటేశ్వర్లు పహిల్వాన్, ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల సంతోష్ పహిల్వాన్, ఆర్జా పాండురంగారావులను ఎమ్మెల్సీ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అతిథులుగా రావు సుబ్రమణ్యం, పూసా సుబ్బారావు, సయ్యద్ హిదాయితుల్లా, సాప ఆదినారాయణ పాల్గొన్నారు.



# ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే నా బలం-ఎమ్మెల్యే ఏలూరి



పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 26:

నా పుట్టినరోజును పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించిన సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి లభించిన స్పందన నాకు ఎనలేని సంతృప్తిని ఇచ్చింది. ఊరువాడ సంబరాలుగా ఈ కార్యక్రమాలు నిర్వహించి, దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు తెలిపారు. అనాధాశ్రమాలు, వృద్ధాశ్రమాలు, పాఠశాలల్లో అన్నదానం, పుస్తకాల పంపిణీ, వస్త్ర దానం, పండ్ల పంపిణీతో పాటు పలుచోట్ల రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయం. ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్న యువతతో పాటు, ప్రత్యక్షంగా, పరోక్షంగా శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని పేర్కొన్నారు."ప్రజల ప్రేమాభిమానాలు, ఆప్యాయతలే తనకు బలమని, ప్రజల సేవే తన జీవిత లక్ష్యమని" ఎమ్మెల్యే ఏలూరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# బాపట్లను ప్రగతి పథంలో నడిపించడానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులందరూ కలసి రావాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్:







పెన్ పవర్ బ్యూరో బాపట్ల జనవరి 26:

స్థానిక కలెక్టరేట్ ఆవరణలోని పోలీస్ కవాతు మైదానంలో 77వ భారత గణతంత్ర దినోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కు పోలీసులు ఘన స్వాగతం పలికారు. జాతీయ జెండాను కలెక్టర్ ఆవిష్కరించారు. పోలీసుల నుంచి ఆయన గౌరవ వందన స్వీకరించారు. పుష్పాలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో ప్రాంగణమంతా పర్యటిస్తూ పోలీసు కవాతును పరిశీలించారు. తదుపరి ప్రజలకు ఆయన అభివాదం చేశారు. జిల్లా ప్రజలందరికీ కలెక్టర్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగం చేశారు. పోలీస్ కవాతు మైదానంలో జరిగిన గణతంత్ర వేడుకలు అంబరాన్ని అంటాయి. మైదానంలో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. చిన్నారుల కేరింతలు, కరతాల ధ్వనులతో ప్రాంగణం మార్మోగింది. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన కనువిందు చేశాయి. దేశభక్తిని మరింత ఇనుమడింప చేస్తూ విద్యార్థుల చేసిన ప్రదర్శనలు కనువిందు చేశాయి. సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనలు వేడుకలలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ రంగాలలో అత్యుత్తమ సేవలు అందించిన సంస్థలు, వ్యక్తులు, జిల్లా అధికారులు, ద్వితీయ శ్రేణి అధికారులు, సిబ్బందికి బాపట్ల పురస్కారం, ప్రశంసా పత్రాలతో జిల్లా కలెక్టర్ సత్కరించారు.

ఎందరో మహనీయుల వీరోచిత పోరాటాలు, త్యాగాల ఫలితమే లౌకిక ప్రజాస్వామ్య దేశంగా ఏర్పడిందంటూ స్వతంత్ర సమరయోధుల కుటుంబీకులను కలెక్టర్ సన్మానించారు. స్వాతంత్ర సమరయోధుడు తనయుడు పరుచూరి రామకృష్ణ, స్వాతంత్ర సమరయోధుడు యారం అంకయ్య భార్య యారం అన్నమ్మ, యుద్ధములో అమరవీరులైన భట్టిప్రోలు మండలం పల్లెకోన గ్రామానికి చెందిన సైనికుడి తల్లి పురమ మంగమ్మలకు శాలువలు కప్పి, పుష్పమాలలతో కలెక్టర్ ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు.

జిల్లా ప్రగతిని చాటి చెప్పేలా వివిధ శాఖల అధికారులు ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ప్రత్యేకంగా కనువిందు చేశాయి. విద్యుత్ శాఖ శకటం ప్రథమ బహుమతి పొందగా, వ్యవసాయ, ఉద్యానవన, ఏపీఎంఐపి శాఖల శకటం ద్వితీయ బహుమతి, పౌరసరఫరాల శాఖ, పౌరసరఫరాల సంస్థ శకటం తృతీయ బహుమతిని సొంతం చేసుకుంది. అలాగే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఏ, డ్వామా, గృహ నిర్మాణ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, రెవిన్యూ, పంచాయితీ, అగ్నిమాపక, మహిళా శిశు సంక్షేమ శాఖల తోపాటు రెడ్ క్రాస్ సంస్థ శకటాలను ప్రదర్శించాయి. సుమారు 300 అడుగుల జాతీయ పతాకంతో ఎన్ సి సి విద్యార్థుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు జాతీయతను చాటి చెప్పాయి. ఆకాశం తాకేలా ప్రకృతిని ప్రేమిద్దాం అంటూ బాపట్ల అక్బర్ పేటలోని ఏపీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలోని 35 మంది విద్యార్థినీల నిర్వహించిన ప్రదర్శన ప్రథమ బహుమతిని సొంతం చేసుకుంది. జయహో భారత్ అంటూ పెద్ద పెట్టున నినదించిన చీరాల ఏకే అండ్ కె ఇంగ్లీష్ మీడియం స్కూల్ 48 మంది విద్యార్థుల ప్రదర్శన ద్వితీయ బహుమతిని పొందింది. భరతమాత పాదాలకు మువ్వెలం అంటూ భట్టిప్రోలు మండలం విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ 17 మంది విద్యార్థుల ప్రదర్శన తృతీయ బహుమతిని సాధించింది. వందేమాతరం అంటూ చీరాల విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు, దేశ రంగీలా అంటూ నక్షత్ర నగర్ ఎం జె పి ఏ పి బి సి స్కూల్ విద్యార్థులు, తేనెల తేటల మాటలతో కొడవల్లి వనజ చంద్ర పబ్లిక్ స్కూల్ విద్యార్థుల నృత్యాలు, జగతి సిగలో జాబిలమ్మకు వందనం అంటూ ఇపురుపాలెం బాలికల జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు, మా తుఝే సలాం అంటూ చీరాల విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు, అమ్మ అవని నీలో తొలి అడుగులు వేస్తుందని చీరాల కేజీబీవీ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆహుతులు, ప్రజలను ఎంతగానో అలరించాయి. నేర పరిశోధనలో పోలీసు జాగిలాలు చేస్తున్న కృషిని కళ్ళకు కట్టేలా నిర్వహించిన ప్రదర్శన అందరిని అబ్బురపరిచింది.



ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ రావు, జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, ఆర్ డి ఓ లు, సిబ్బంది, అనధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ అవార్డు అందుకున్న యర్రంశెట్టి సుబ్బారావు

పెన్ పవర్ చల్లపల్లి జనవరి 26
మోపిదేవి మండలం రెడ్ క్రాస్ చైర్మన్ మరియు టీవీ ఫైవ్ అవనిగడ్డ నియోజకవర్గ రిపోర్టర్,యర్రంశెట్టి సుబ్బారావుకు 77వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మచిలీపట్నంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చేతుల మీదగా ఉత్తమ సేవా అవార్డు ప్రశంస పత్రాన్ని. అందుకున్నారు
ఈ సందర్భంగా మోపిదేవి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు పలువురు అభినందనలు తెలియజేశారు

## వాహనదారులకు వాహన పత్రాలు తప్పనిసరి:

-చందోలు ఎస్ఐ శివకుమార్



పిట్టలపాలెం పెన్ పవర్ న్యూస్:
ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ రెడ్డిపాలెం టోల్ గేటు వద్ద ప్రజలకు ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటివలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. అలానే సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచించారు. దొంగతనాలు, చోరీలు జరగకుండా ప్రతి ఇంటి ముందు, వ్యాపార కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. చిన్నపిల్లల చేత వాహనాలు నడపనివ్వకూడదని స్పష్టం చేశారు. వాహనాన్ని నడిపే ప్రతి వ్యక్తి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. రెండు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, తమ భద్రతను నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరించారు.తన ప్రసంగంలో ప్రజలు చట్టాలను పాటించి, సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ కోరారు.




# కాకినాడలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### కవాతులు, శకటాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకర్షణ



కాకినాడ, పెన్ పవర్, జనవరి 26:
జిల్లా స్థాయి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయుధ దళాల సాంప్రదాయ కవాతులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఆర్మడ్ రిజర్వ్ పోలీస్, క్విక్ రియాక్షన్ టీం,ఉమెన్ కంటిజెంట్‌తో పాటు ఎన్‌సీసీ, రెడ్‌క్రాస్ బృందాలు పాల్గొన్నారు. ఉత్తమ కవాతుకు ఆర్మడ్ రిజర్వ్ పోలీస్‌కు ప్రథమ, క్విక్ రియాక్షన్ టీంకు ద్వితీయ, ఉమెన్ కంటిజెంట్‌కు తృతీయ బహుమతులు లభించాయి. ఎన్‌సీసీ విభాగాల నుంచి 3వ ఆంధ్రా బెటాలియన్, ఎయిర్ ఫోర్స్, రెడ్ క్రాస్ బృందాలకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా వివిధ శాఖలు తమ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించే శకటాలను ప్రదర్శించాయి.గృహ నిర్మాణ శాఖకు ప్రథమ, పాఠశాల విద్య శాఖకు ద్వితీయ, వైద్య ఆరోగ్య శాఖకు తృతీయ బహుమతులు లభించాయి.పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాలిపేట మున్సిపల్ హైస్కూల్, ఉమా మనోవికాస కేంద్రం, ఆనంద భారతి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను మంత్రముగ్ధులను చేశాయి. ఉత్తమ ప్రదర్శనకు సాలిపేట మున్సిపల్ హైస్కూల్‌కు మొదటి, ఉమా మనోవికాస కేంద్రానికి రెండో, ఆనందభారతి మున్సిపల్ హైస్కూల్‌కు మూడో బహుమతులు అందజేశారు. అలాగే వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లలో జిల్లా వ్యవసాయ శాఖకు ప్రథమ, మహిళా శిశు సంక్షేమానికి ద్వితీయ, పంచాయితీఆర్డబ్ల్యూఎస్ శాఖలకు తృతీయ బహుమతులు లభించాయి. ఈ సందర్భంగా జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 320 మంది అధికారులు, సిబ్బందికి జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ అపూర్వ భరత్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ప్రశంసా పురస్కారాలు అందజేశారు





## గొల్లపాలెం హైస్కూల్‌లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు క్రీడాకారులకు మెడల్స్ అందజేత

కాజులూరు, పెన్ పవర్, జనవరి 26:
గొల్లపాలెం హైస్కూల్ ప్రాంగణంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను హెచ్ఎం ఎస్.ఎస్.బి. సుశీలా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సనపల ధనరాజ్, డాక్టర్ చంద్రు వీర్రాజు చౌదరి, తాడి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించగా, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతపై ఉపన్యాసం ఇచ్చారు. ఢిల్లీలో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన 9వ తరగతి విద్యార్థిని వింత అలేఖ్యకు అతిథులు మెడల్స్ అందజేశారు. అలాగే బిలాస్‌పూర్‌లో జరిగే సాఫ్ట్‌బాల్ పోటీలకు వెళ్తున్న బుడితి సుష్మను ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయం అందించారు.గత ఏడాది క్రీడా విజేత దడాల సంజనకు పీడీ సునీల్‌కుమార్ స్పోర్ట్స్ బ్యాగ్ అందజేశారు.



పాఠశాలలో వంటషెడ్ నిర్మాణానికి తాడి రామారెడ్డి, ఫ్యాన్లు ఏర్పాటు చేయడానికి పిల్లారిశెట్టి రాంబాబు హామీ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం జెడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన రైఫిల్ షూటింగ్ పాయింట్ సెంటర్‌ను పరిశీలించారు.అనంతరం వారంతా మార్కెట్ సెంటర్ లో ఉన్న జాతీయ నేతల విగ్రహాలకు పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## కారంపూడిలో పిన్నెల్లి సోదరుల అక్రమ అరెస్ట్ కు నిరసనగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల జనవరి26:--
మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అయన సోదరుడు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి ల అక్రమ అరెస్ట్ కు నిరసనగా సోమవారం సాయంత్రం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద కోవొత్తులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు వుయ్ వాంట్ జస్టిస్, జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, వుయ్ స్టాండ్ విత్ పిన్నెల్లి బ్రదర్స్, ఖండిచాలి పిన్నెల్లి సోదరుల అక్రమ అరెస్ట్, డౌన్ డౌన్ కూటమి ప్రభుత్వం అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి, పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు అల్లయ్య, యువజన విభాగం మండల అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, కారంపూడి టౌన్ ఉపాధ్యక్షులు షేక్. మొహమ్మద్, కిల్లా. రత్నకుమారి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి జాన్ పాల్ నాయక్, జడ్పీటిసి షఫీ, మైనారిటీ నాయకులు ఆరిఫ్, టౌన్ యూత్ అధ్యక్షులు సయ్యద్. జిలాని, మస్తాన్, యాసిన్, జగన్, గోగుల. ప్రసాద్, దినకర్, వేముల. లింగయ్య, గుండెబోయిన. శివ, మండల ప్రధాన కార్యదర్శి దొంత. విరాంజనేయులు, అంతరగడ్డ. ఏసోబు, చిన్ని, కిల్లా. కాశీ, బజాజ్ మీరా, బిక్కెం. శ్రీను, బూత్ కమిటీ మండల కన్వీనర్ శివారెడ్డి, మండల కార్యదర్శి చిలుకూరి. రవీంద్రరెడ్డి, వైసీపీ దళిత నాయకులు కటికల. కుమార్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పేట తహసీల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా...

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 26 :
చిలకలూరిపేట : పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు తహసీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ చిన్న వెంకటేశ్వర్లు, ఆర్ఐ లు రమీజా పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం తహసీల్దార్ షేక్ హుస్సేన్ జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భారత గణతంత్ర దినోత్సవం మన దేశ స్వాతంత్ర్య సమరయోధుల అమర వీరత్వానికి, బలిదానాలకు సాక్ష్యం.మహాత్మా గాంధీజీ అహింసా మార్గంతో, డాక్టర్ అంబేద్కర్ సమానత్వ ఆలోచనలతో మనకు గణతంత్ర వ్యవస్థను ఇచ్చారు. సోమవారం మనం స్వేచ్ఛ,సమానత్వం, సొలిదారిటీ విలువలను గుర్తుంచుకుని, మన ప్రాంతంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిబ్బంది,పలువురు వీఆర్వోలు, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## "కృష్ణా జిల్లా DRO డ్రైవర్‌కు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం"

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 26:
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ మరియు ఐ=ా కె చంద్రశేఖర రావు చేతులమీదుగా కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారి (ఐ=ా) డ్రైవర్ అతీఊ మస్తాన్‌కు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందజేయబడింది. ఈ అవార్డు మస్తాన్ అందించిన సేవలకు గుర్తింపుగా ఐ=ా కార్యాలయానికి కృష్ణా జిల్లా ప్రజలకు గర్వకారణం.

## "లేళ్ళగరువు కార్యదర్శి పలగాని హరీష్‌కు ప్రశంసా పత్రం"

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 26:
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే. బాలాజీ చేతుల మీదుగా లేళ్ళగరువు గ్రామ పంచాయతీ కార్యదర్శి పలగాని హరీష్‌కు ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందజేయబడింది. ఈ అవార్డు పలగాని హరీష్ అందించిన సేవలకు గుర్తింపుగా లేళ్ళగరువు గ్రామ ప్రజలకు పంచాయతీ శాఖకు గర్వకారణం.



## "మచిలీపట్నం తపాలా శాఖ ఉద్యోగులకు ఎక్సలెన్స్ అవార్డులు"

మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 26:
మచిలీపట్నం డివిజన్ తపాలా శాఖ వారు నిర్వహించిన ఎక్సెలెన్స్ బీమ సంకల్ప్ మెగా 2.0 (జూా×/=ూా) డ్రైవ్‌లో స్పోర్ట్స్ శతకవీర్ కాంటాస్ట్ అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగింది. మచిలీపట్నం పోస్టల్ సూపర్డెంట్ బి. శ్రీనివాసరావు మాట్లాడుతూ తపాలా శాఖ అందిచే సేవలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోన్నారు.అలాగే, చీఫ్ గెస్ట్ మాట్లాడుతూ డివిజన్‌లో మరియు సర్కిల్ స్థాయిలో నెట్ అకౌంట్ ఓపెనింగ్‌లో మచిలీపట్నం డివిజన్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని అభినందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు మరియు సిబ్బందికి ఎక్సలెన్స్ అవార్డులు ప్రధానం చేశారు.



# "జోగి రమేష్ పై పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఫైర్"



మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 26:
అక్రమ మద్యం కేసు లోబెయిల్ పై విడుదలైన మాజీ మంత్రి జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయి అవాకులు చవాకులు పేలుచున్నారని శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన ఈ మేరకు కృత్తివెన్ను పార్టీ ఆఫీసు నందు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.

జోగి రమేష్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై యువ నేత నారా లోకేష్ పై వ్యాఖ్యలను కాగిత ఖండిస్తూ అన్యాయంగా కేసులో ఇరికించారని మాట్లాడటం చూస్తుంటే జోగి రమేష్ కు మానసిక స్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అని కాగిత అన్నారు. మద్యం కేసులో అన్ని ఆధారాలతో సిట్ బృందం కేసు బుక్ చేస్తే జోగి బ్రదర్స్ 83 రోజులు జైలు అనుభవించి బెయిల్ పై బయటకు వచ్చి ఈరోజు జగన్ మెప్పుకోసం నోరు హద్దు అదుపు లేకుండా మాట్లాడటం చాలా సిగ్గుచేటు అని కాగిత అన్నారు.

తప్పు చేసిన వారు శిక్ష అనుభవించక తప్పదు అని చట్టం తన పని తాను చేసుకు పోతుంది అని కాగిత అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై అవాకులు చవాకులు పేలు చున్న జోగి రమేష్ కు రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారు అని కాగిత అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ వివిధ దేశాల వారితో ఒప్పందాలు కుదురుచుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తుంటే ఓర్వలేని ఈ జగన్మోహన్ రెడ్డి బృందం సిగ్గుమాలిన మాటలు మాట్లాడుతూ పిచ్చిప్రాలాపన చేస్తున్నారు. గతంలో అగ్రి గోల్డ్ భూములు వ్యవహారంలో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకుని తండ్రికి తగ్గ తనయుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్న సంగతి ప్రజలకు తెలియదు అనుకుంటున్నారా

...దొంగ రిజిస్ట్రేషన్ చేసుకుని అక్రమ సంపాదన సంపాదించడమే ధ్యేయంగా పెట్టుకున్నాడు అన్నారు. అలాగే ఈరోజు అక్రమ మద్యంపై కూడా శిక్ష అనుభవించి బయటికి వచ్చి ప్రజలను భయభ్రాంతులను



గురిచేయాలని ఉద్దేశంతో జోగి రమేష్ మాట్లాడుతున్నారని, నీ పిచ్చిప్రాలాపనకు భయపడే వారు ఎవరూ లేరు అని మీ అక్రమ మద్య వ్యాపారం ఏ విధంగా జరిగిందో ప్రజలు ఇప్పటికే తెలుసుకున్నారు.

అని పెడన శాసనసభ్యులకు కృష్ణ ప్రసాద్ అన్నారు, పట్టాదారు పాసుపుస్తకాలపై మాజీ మంత్రి పేర్ని నాని వ్యాఖ్యలను పెడన శాసనసభ్యులు తీవ్రంగా తప్పు పట్టారు. రాజముద్రతో పంపిణీ చేసిన పట్టాదారు



పాసుపుస్తకాలపై మాజీ మంత్రి పేర్ని నాని కి అవగాహన లేదు అని కాగిత అన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాలపై జగన్మోహన్ రెడ్డి ఫోటోలు పెట్టి కోట్ల రూపాయలు దండుకున్నది వాస్తవం కాదా అని కాగిత అన్నారు.

చంద్రబాబు నాయుడు రైతు మేలుకోరి పట్టాదారి పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తుంటే ఈ ఘనత మాది అని చెప్పుకోవడం సిగ్గుచేటు అని కాగిత అన్నారు.. ప్రభుత్వం మీలాంటి అవినీతి పనులపై దృష్టి పెట్టిందని ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నిరంతరం ప్రయత్నిస్తున్నారు అని కాగిత అన్నారు.

ఈకార్యక్రమంలో మల్లేశ్వరం మార్కెట్ యార్డ్ చైర్మన్ ఒడుగు తులసిరావు, కృత్తివెన్ను మండలం టిడిపి పార్టీ అధ్యక్షుడు చెన్నకేశవులు ,డీసీ చైర్మన్ నెక్కంటి భాస్కరరావు, టిడిపి మండల సెక్రెటరీ కొండ, జిల్లా అధికార ప్రతినిధి కోనసాని చిన్నా , శివాలయం బోర్డు చైర్మన్ చిలుకూరు వెంకటరత్నం మరియు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల చేతుల మీదుగా చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరి బాబుకు ఉత్తమ ప్రశంసా పత్రం



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 26 :
చిలకలూరిపేట: 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు. పల్నాడు జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా చేతుల మీదుగా ఆయన ఉత్తమ ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు ఉన్నారు. మున్సిపల్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ, పట్టణ అభివృద్ధి మరియు ప్రజా సమస్యల పరిష్కారంలో చూపిన ప్రతిభకు గాను కమిషనర్‌కు ఈ గౌరవం దక్కింది. ఈ సందర్భంగా శ్రీహరి బాబు మాట్లాడుతూ.. ఈ అవార్డు రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, ఇది మున్సిపల్ సిబ్బంది సమిష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. భవిష్యత్తులో పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# "త్యాగాల ఫలితం.. గణతంత్రం"

## -జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు






మచిలీపట్నం (పెన్ పవర్) జనవరి 26:
కృష్ణాజిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ శ్రీ వి.వి నాయుడు , అడిషనల్ ఎస్పి ఏఆర్ సత్యనారాయణ,ఇతర పోలీసు అధికారులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈసందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ...ఎందరో మేధావులు, త్యాగధనుల కృషిఫలితమే మనకు 1950 జనవరి 26 న అతి పెద్ద రాజ్యాంగం ఏర్పడిందన్నారు. అప్పటి నుండి ప్రతీఏటా ఈరోజున మనం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోలీసు సిబ్బంది సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించి వారితో సంభాషించారు. అనంతరం పోలీసు అధికారులకు, సిబ్బందికి, వివిధ విభాగ సిబ్బందికి మిఠాయిలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 26 :
చిలకలూరిపేట : దేశానికి రాజ్యాంగం అమలులోకి వచ్చిన శుభసందర్భమైన 77వ గణతంత్ర దినోత్సవాన్ని చిలకలూరిపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్ ఆవిష్కరించి ఘనంగా జెండా వందనం నిర్వహించారు. అలాగే మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా , మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం జాతీయ గీతాలాపనతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు ప్రతీకగా నిలుస్తుందని, రాజ్యాంగం అందించిన హక్కులు, స్వేచ్ఛలు దేశ పౌరులందరికీ సమానంగా వర్తిస్తాయని తెలిపారు. రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ అభివృద్ధికి క్రమశిక్షణ, ఐక్యత అత్యంత అవసరమని పిలుపునిచ్చారు.

అలాగే దేశ స్వాతంత్ర్య సాధన కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని పేర్కొన్నారు. యువత రాజ్యాంగ స్ఫూర్తితో ముందుకు సాగి, సమాజ నిర్మాణంలో క్రియాశీల పాత్ర పోషించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, రాష్ట్ర పార్టీ మహిళా నాయకురాలు మిరియాల రత్న కుమారి, జరీనా సుల్తానా, పార్లమెంట్ పార్టీ కార్యదర్శి అమర రమాదేవి, పోపూరి లక్ష్మీ , మురకొండ మల్లి బాబు, క్లస్టర్ ఇంచార్జీలు ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, కేబి రోడ్ మస్తాన్ వలి, కొండా వీరయ్య, వాడితే అంజి నాయక్, కౌన్సిలర్లు పాములపాటి శివకుమారి, జంగా



సుజాత, కొత్త కుమారి, కంచర్ల కరుణ, కూనల ప్రమీల, నసీమ, పార్వతీ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ వీరకుమారి, పార్టీ నాయకులు తుబాటి శ్రీహరి, షేక్ అజారుద్దీన్,గట్టుపల్లి మాణిక్యరావు , బాలాజీ సింగ్, అబ్దుల్లా , మజారుద్దీన్ తదితర నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు

# వాడవాడలా ఘనంగా రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు



భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 26,
భట్టిప్రోలు మండల పరిధిలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను వాడవాడలా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎండిఓ.ఎస్ వెంకటరమణ, మండల రెవెన్యూ కార్యాలయం వద్ద తహసిల్దార్ ఎం శ్రీనివాసరావు, భట్టిప్రోలు వాసవి క్లబ్ అధ్యక్షులు తూ నుగుంట్ల నాగభూషణం, పంచాయితీ కార్యాలయం వద్ద ఈవో బాదావత్ మాంజ నాయక్,గ్రామ సర్పంచ్ రవీకీరణమై , టీ ఎం రావు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు విష్ణుమొలకల కోటేశ్వరమ్మ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై ఎం శివయ్య,పలు పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యాలయాల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాను ఆవిష్కరించి, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,తదితర జాతీయ నాయకులకు వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ దావూరి వెంకట లలిత మల్లేశ్వర రావు, జడ్పీటీసీ తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,డిప్యూటీ ఎంపీడీవో మల్లికార్జునరావు, ఈవో పి ఆర్ డి విజయబాబు,బూర్లె రామ ప్రసాదు, కార్యాలయాల సిబ్బంది,నాయకులు,అధికారులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులు విద్యతోపాటు ఎంచుకున్న రంగంలో ప్రావీణ్యత సాధించి ప్రథమ స్థానంలో నిలవాలి.

పెన్ పవర్ చల్లపల్లి జనవరి 26
విద్యార్థులు విద్యతోపాటు ఎంచుకున్న రంగంలో ప్రావీణ్యత సాధించి ప్రథమ స్థానంలో నిలవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విద్యార్థులకు సూచించారు. చల్లపల్లి విజయ క్రాంతి జూనియర్ కళాశాలలో ఫేర్వెల్ డే కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ దివిసీమ ప్రాంతంలో క్రాంతి విద్యాసంస్థలు విద్యార్థులకు విద్యతో పాటు నైపుణ్యాలను, నైతిక విలువలను నేర్పిస్తూ సామాజిక అభివృద్ధికి కృషి చేస్తున్నాయని కొనియాడారు. క్రాంతి జూనియర్ కళాశాల నిర్వహకులు చేస్తున్న సేవలను అభినందించారు. అనంతరం 2024 - 2025 సంవత్సరం పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించడంతోపాటు ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక ప్రదర్శనలను ప్రదర్శించారు. ఆయా ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట కనకదుర్గ,సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి,ఎంపీపీ కోట విజయ రాధిక, చల్లపల్లి జడ్పిటిసి రాజులపాటి కళ్యాణి, చల్లపల్లి ఎస్సై డి.దుర్గా ఆంజనేయులు, గ్రామ ప్రముఖులు పరుచూరి దుర్గాప్రసాద్, జనసేన నాయకులు అడపా రాంబాబు, దుట్టా వీర రాఘవయ్య, తోట చిన్నబ్బాయి, అవనిగడ్డ ఎస్వీఎల్ కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొనగా విజయ క్రాంతి కళాశాల ప్రిన్సిపల్ దుట్టా శివరామ ప్రసాద్ పర్యవేక్షించారు.



# దేవస్థానంలో ఎమ్మెల్యే ఆనందబాబు ప్రత్యేక పూజలు

భట్టిప్రోలు, పెన్ పవర్ జనవరి, 26:
భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ సిద్ధి గణపతి స్వామి వారి దేవస్థానం తిరుణాళ్ల సందర్భంగా ఆలయంలో ఘనంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో సోమవారం మాజీ మంత్రి,వేమూరు శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజల శ్రేయస్సు, రైతుల అభివృద్ధి, రాష్ట్ర సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. ఆలయ తిరుణాళ్లు భక్తి వాతావరణంలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయని, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వేద పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జనవరి 26 :
చిలకలూరిపేట : స్థానిక వేద పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. వందేమాతర గీతాలాపనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, జాతీయ నాయకుల వేషధారణలు మరియు ఎన్.సి.సి విద్యార్థుల కవాతు అందరినీ ఆకట్టుకున్నాయి. పాఠశాల డైరెక్టర్ గిరి పెర్సీస్వరూప మాట్లాడుతూ, క్రమశిక్షణతో కూడిన విద్యే దేశాభివృద్ధికి మూలమని, ప్రతి విద్యార్థి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. అకడమిక్ డైరెక్టర్ సత్య దీప్తి శామ్యూల్ ప్రసంగిస్తూ, అంబేద్కర్ నేతృత్వంలో రూపొందిన మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని, ప్రజల సంక్షేమమే దీని ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ డేనియల్ మాట్లాడుతూ, రాజ్యాంగాన్ని గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అని, దేశ భక్తుల ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఆపరేషన్ డైరెక్టర్ జోసెఫ్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప శాఖ అధిపతి శ్రీలక్ష్మి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గీతం చుట్టూ వివాదం...

**విశాఖపట్టణం, జనవరి 26, పెన్ పవర్:** విశాఖపట్నంలోని గీతం విద్యా సంస్థలకు సంబంధించిన భూముల క్రమబద్ధీకరణ అంశం ప్రస్తుతం రాజకీయంగా, జనవరి 30, 2026న జరగనున్న జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాన్ని అజెండాలో చేర్చడం వివాదానికి దారితీసింది. అది అప్పనంగా భూములు కట్టబెట్టడమేనని వైసీపీ సహా కొంత మంది సామాజికవేత్తలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఇవి తమకు గతంలో కేటాయించినవేనని గీతం అంటోంది. సుమారు 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరించాలని జీవీఎంసీ ప్రతిపాదించింది. విశాఖలోని అత్యంత ఖరీదైన రుషికొండ, ఎండాడ గ్రామాల్లోని సర్వే నంబర్లు 17/1, 17/28 వంటి చోట్ల ఈ భూములు ఉన్నాయి. గీతం సంస్థ 1980లలో స్థాపించబడింది. అప్పటి నుంచి వివిధ దశల్లో ప్రభుత్వం కేటాయించిన భూములతో పాటు, మరికొంత భూమిని సంస్థ తన అధీనంలో ఉంచుకుందన్న ఆరోపణలు ఉన్నాయి. సుమారు 4 దశాబ్దాలుగా ఈ భూములు ఆ సంస్థ ఆధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూముల చుట్టూ ఉన్న వివాదం ప్రధానంగా మూడు అంశాలపై ఆధారపడి ఉంది. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో , గీతం సంస్థ సుమారు 40 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఆక్రమించిందని ఆరోపిస్తూ రెవెన్యూ అధికారులు కొన్ని ప్రహరీ గోడలను కూల్చివేసి, భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూములకు కంచె వేసి ప్రభుత్వ భూమి అని బోర్డులు కూడా పెట్టారు. అక్కడ ప్రస్తుతం భూముల విలువ భారీగా పెరిగింది. విలువైన భూమిని ఒక ప్రైవేట్ సంస్థకు తక్కువ ధరకే లేదా ఉచితంగా క్రమబద్ధీకరించడంపై మాజీ ఐఏఎస్ అధికారి ఈఏఎస్ శర్మ వంటి మేధావులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, విద్యా సంస్థల అవసరాల దృష్ట్యా ఈ భూములను క్రమబద్ధీకరించాలని భావిస్తోంది. దీనిని జీవీఎంసీ కౌన్సిల్ అజెండాలో 15వ అంశంగా చేర్చారు. కౌన్సిల్ ఆమోదం పొందితే, ప్రభుత్వం నిర్ణయించిన క్రమబద్ధీకరణ ఫీజు చెల్లించి గీతం సంస్థ ఈ భూములను అధికారికంగా పొందవచ్చు.గీతం విద్యాసంస్థల యాజమాన్యం తమపై వస్తున్న ఆక్రమణ ఆరోపణలను మొదటి నుంచి ఖండిస్తూనే ఉంది. సంస్థ ప్రతినిధుల ప్రకారం, గీతం క్యాంపస్ ఉన్న భూమిలో మెజారిటీ భాగం 1980వ దశకంలో అప్పటి ప్రభుత్వం నుంచి అధికారికంగా కేటాయించింది. విద్యాసంస్థల విస్తరణ కోసం అప్పట్లో భూములను ప్రభుత్వం కేటాయించిందని, తాము నిబంధనలకు విరుద్ధంగా ఏదీ నిర్మించలేదని వారు వాదిస్తున్నారు. గతంలో రెవెన్యూ అధికారులు భూములను స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించినప్పుడు, గీతం యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించింది. ఆ భూములకు సంబంధించి తమ వద్ద తగిన పత్రాలు ఉన్నాయని వారు కోర్టుకు సమర్పించారు. అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండానే కూల్చివేతలు చేపట్టారని, ఇది సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని వారు వాదించారు. గీతం ఒక లాభాపేక్ష లేని విద్యాసంస్థగా, వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని వారి వాదన. క్యాంపస్‌లో ఉన్న ఖాళీ స్థలాలు లేదా వివాదాస్పదంగా మారిన భూములు కూడా క్రీడా మైదానాలుగా, విద్యా సంబంధిత సౌకర్యాల కోసమే వాడుతున్నామని వారు చెబుతున్నారు. దశాబ్దాల కాలంగా సంస్థ ఆధీనంలో ఉన్న భూములను ఇప్పుడు ఆక్రమణలుగా పరిగణించడం సరికాదని వారి అభిప్రాయం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏదైనా సాంకేతిక కారణాల వల్ల భూమి కేటాయింపులో లోపాలు ఉంటే, ప్రస్తుత ప్రభుత్వ జీవోల ప్రకారం నిర్ణీత రుసుము చెల్లించి ఆ భూములను క్రమబద్ధీకరించుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సంస్థ గతంలోనూ సూచించింది. గీతం సంస్థ వాదన ప్రకారం, వారు ఏ భూమినీ ఉద్దేశపూర్వకంగా ఆక్రమించలేదు. 40 ఏళ్లుగా విద్యా సేవలు అందిస్తున్న సంస్థపై రాజకీయ కారణాలతోనే ఆరోపణలు వస్తున్నాయని, చట్టపరంగా తమకు హక్కులు ఉన్నాయని వారంటున్నారు. గీతం యాజమాన్యం రాజకీయ కుటుంబం. ప్రస్తుతం విశాఖ ఎంపీగా ఉన్న భరత్ విద్యాసంస్థ వ్యవహారాలు చూస్తున్నారు. మాజీ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి మనవడు భరత్. ఆయన బాలకృష్ణ అల్లుడు కూడా. అంటే సీఎం చంద్రబాబుకు సమీప బంధువే. రాజకీయ కుటుంబం కావడంతో ఈ వ్యవహారంపై మరిన్ని ఆరోపణలు వస్తున్నాయి. ఆ భూములు దశాబ్దాలుగా విద్యా సంస్థ అవసరాలకు వాడుతున్నా ఆ విషయం ఎక్కడా బయటకు రాకుండా ఆరోపణలు చేస్తున్నారని భరత్ వర్గీయులు అంటున్నారు. మొత్తానికి ఈ వివాదం రాజకీయ మలుపులు తిరగడం ఖాయంగా కనిపిస్తోంది.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## మారుతోన్న నగరి లెక్కలు

**తిరుపతి, జనవరి 26, పెన్ పవర్:** ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని నగరి నియోజకవర్గం లో రాజకీయ వాతావరణం వేగంగా మారుతోంది. గత ఎన్నికల సమయంలో కనిపించిన సమీకరణలకు భిన్నంగా ఇప్పుడు పరిస్థితులు రూపుదిద్దుకుంటున్నాయి. ఈ మార్పులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నాయకురాలు రోజా రాజకీయ భవితవ్యంపై చర్చను మళ్లీ తెరపైకి తీసుకొస్తున్నాయి. ఒకప్పుడు నగరి పరిసర మండలాల్లో రోజా పేరు బలంగా వినిపించేది. కానీ గత ఎన్నికలకు ముందే ఆమె ఉనికి తగ్గినట్టు కనిపించగా, ఇప్పుడు మరింత మౌనం నెలకొన్నట్టు రాజకీయ వర్గాలు మాట్లాడుకుంటున్నాయి.నగరి నియోజకవర్గంలో నింద్ర , విజయపురం , నగరి , పుత్తూరు, వడమాలపేట వంటి మండలాలు ఉన్నాయి. వీటిలో గత ఎన్నికలకు ముందు వరకు నింద్ర, వడమాలపేటల్లో రోజాకు గట్టి మద్దతు ఉందనే భావన ఉండేది. మంత్రిగా ఉన్న రోజుల్లో కూడా ఆమె ఈ రెండు మండలాలపైనే ఎక్కువ దృష్టి పెట్టారని స్థానికులు గుర్తు చేస్తారు. తరచూ పర్యటనలు, కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఇవే తన బలం ఉన్న ప్రాంతాలుగా రోజా చెప్పుకొనేవారు.నగరి మండలంలో పరిస్థితి మాత్రం సమంగా ఉండేది. అభిమానులు ఉన్నప్పటికీ వ్యతిరేకత కూడా అంతే స్థాయిలో ఉండేది. విజయపురం, పుత్తూరులో అయితే పరిస్థితి మరింత సంక్లిష్టంగా మారింది. అక్కడ వైసీపీ వర్గాలు రెండు గ్రూపులుగా విడిపోయాయి. ఈ పరిణామాలు గత ఎన్నికలకు ముందే మొదలయ్యాయి. అదే సమయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రభావం ఈ ప్రాంతాల్లో ఎక్కువగా ఉండటం కూడా రోజాకు సవాలుగా మారింది. ఈ కారణాల వల్ల ఆమె నింద్ర, వడమాలపేటలపైనే ఎక్కువగా ఆధారపడినట్టు కనిపించింది.అయితే తాజా రాజకీయ పరిణామాలు ఈ రెండు మండలాల్లో కూడా మార్పు వస్తున్నాయనే సంకేతాలు ఇస్తున్నాయి. ప్రస్తుత టీడీపీ ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ నియోజకవర్గం అంతటా చురుకుగా పర్యటిస్తున్నారు. తమకు బలం ఉన్న ప్రాంతాలతో పాటు బలహీనంగా ఉన్న మండలాలపైనా ప్రత్యేకంగా దృష్టి పెట్టడం ఆయన వ్యూహంగా కనిపిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలు చేయడం, సమస్యలపై వెంటనే స్పందించడం వల్ల ప్రజల్లో ఆయన పట్ల అనుకూలత పెరుగుతోందని అంటున్నారు.ఇదే సమయంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు కూడా ఊపందుకున్నాయి. ఈ పరిణామాల ప్రభావంతో గతంలో రోజాకు అంతో ఇంతో మద్దతు కనిపించిన నింద్ర, వడమాలపేటల్లో ఇప్పుడు ఆమె పర్యటనలకు పెద్దగా స్పందన లేకపోతున్నట్టు చర్చ సాగుతోంది. ఒకప్పుడు కనిపించిన స్వాగతాలు, హడావిడి ఇప్పుడు తగ్గినట్టు స్థానిక రాజకీయ వర్గాలు చెబుతున్నాయిఈ మారుతున్న రాజకీయ సమీకరణలు వచ్చే ఎన్నికల నాటికి ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది. నగరి నియోజకవర్గంలో చోటుచేసుకుంటున్న ఈ పరిణామాలు రోజా రాజకీయ భవిష్యత్తుపై ప్రభావం చూపుతాయా? లేక ఆమె మళ్లీ తన పాత బలాన్ని సమీకరించగలుగుతుందా? అన్న ప్రశ్నలకు సమాధానం కాలమే చెప్పాల్సి ఉంది. కానీ ప్రస్తుతానికి మాత్రం నగరిలో రాజకీయ గాలి మారుతోందన్న మాట వినిపిస్తోంది.

## 'మై బ్రిక్ - మై అమరావతి ' స్ఫూర్తితో..

**విజయవాడ, జనవరి 16, పెన్ పవర్:** అమరావతి నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతి రాజధాని నిర్మాణంలో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తోంది. ఇందులో భాగంగా రాజధాని అమరావతి నిర్మాణం కోసం విరాళాలు సేకరించాలని నిర్ణయించింది. అమరావతికి విరాళాలు అందించాలనుకునే వారికోసం సీఆర్డీఏ వెబ్ సైట్‌లో క్యూఆర్ కోడ్‌ను సైతం ఏర్పాటు చేశారు. ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి అమరావతికి ఆన్‌లైన్ ద్వారా విరాళాలు అందించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు.ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. రాజధాని నిర్మాణంలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశంతో విరాళాల సేకరణ ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక డిజిటల్ వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఆన్‌లైన్ ద్వారా విరాళాల సేకరణ ప్రారంభించింది. రాజధాని నిర్మాణానికి ఆర్థిక సాయం చేయాలనుకునే దాతల కోసం ꣲ్రాజ=ణూ తన అధికారిక వెబ్‌సైట్ ఎతీఝ.ఖజూ.న్రశీజ.ఱఅ లో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఆన్ లైన్ విధానంలో విరాళాల సేకరణ కోసం సీఆర్డీఏ వెబ్‌సైట్‌లో 'ఇశీఅఞవ టశీ ꣲూఝతీఝఱజఞఱ' అనే ఆప్షన్ తెచ్చారు. ఒక క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేశారు. అమరావతికి విరాళాలు అందించాలనుకునే దాతలు గూగుల్ పే, ఫోన్ పే లేదా పేటీఎం వంటి ఏదైనా ఖూ× యాప్ ద్వారా ఈ కోడ్‌ను స్కాన్ చేసి నేరుగా సీఆర్డీఏ బ్యాంక్ ఖాతాకు నిధులను పంపవచ్చు.మరోవైపు గతంలోనూ అమరావతి నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. 2015లో రాజధాని నిర్మాణం కోసం'మై బ్రిక్ - మై అమరావతి' కార్యక్రమాన్ని చేపట్టారు. అప్పట్లో ఒక్కో ఈ-ఇటుక ధరను రూ. 10 గా నిర్ణయించగా, సామాన్యుల నుంచి సంపన్నుల వరకు వేలాది మంది స్పందించారు. ఎన్నారైలు సైతం ఈ - ఇటుకలను కొనుగోలు చేసి అమరావతి పట్ల తమ మమకారాన్ని చాటుకున్నారు. ఇప్పుడు మళ్ళీ అదే స్ఫూర్తిని రగిలించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.మరోవైపు ప్రస్తుతం అమరావతిలో తొలి విడత నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అటు కేంద్రం నుంచి, ప్రపంచ బ్యాంకు ద్వారా అమరావతికి రూ. 15,000 కోట్ల నిధులు అందుతున్నాయి. అలాగే ఏడీబీ వంటి బ్యాంకుల నుంచి కూడా రుణాలు స్వీకరిస్తున్నారు. అలాగే ఇటు ప్రజల నుంచి వచ్చే విరాళాలను కూడా రాజధాని మౌలిక సదుపాయాల కోసం వినియోగించనున్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం నిర్మిస్తున్న అమరావతి ప్రజా రాజధానికి ప్రజల భాగస్వామ్యం ఉండేలా ప్రభుత్వం ఈ చర్యలు చేపడుతోంది.

## ముందుకు సాగని అక్రమ ఆస్తుల కేసు

**ఒంగోలు, జనవరి 16, పెన్ పవర్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి పై సిబిఐ కేసుల విచారణ ప్రారంభం కాలేదు ఎందుకు? తెలుగుదేశం పార్టీ పట్టుబడడం లేదా?? కేంద్రం పట్టించుకోవడం లేదా? జగన్ విషయంలో బిజెపి సానుకూల వైఖరితో ఉందా? పొలిటికల్ వర్గాల్లో ఇదే ఆసక్తికర చర్చ. అయితే జగన్మోహన్ రెడ్డి పై నమోదైన కేసుల విషయంలో జాప్యం జరుగుతుండడం వెనుక.. చట్టంలో ఉన్న లొసుగులే ప్రధాన కారణం. ఎందుకంటే వరుసగా జగన్మోహన్ రెడ్డి విషయంలో డిశ్చార్జ్ పిటిషన్లు దాఖలు అవుతూనే ఉన్నాయి. అందుకే ఈ కేసు విచారణలో తాత్సారం జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇందులో ఎంత మాత్రం రాజకీయ కోణం లేదన్నది విశ్లేషకుల మాట. తాజాగా దాల్మియా కంపెనీ దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్ తో ఇది స్పష్టం అవుతోంది.వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారు అన్నది జగన్మోహన్ రెడ్డి పై ఉన్న ఆరోపణ. దానిపైనే 11 సిబిఐ కేసులతో పాటు తొమ్మిది ఈడీ కేసులు నమోదయ్యాయి. జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ కూడా జరిగింది. దాదాపు 16 నెలల పాటు ఆయన రిమాండ్ ఖైదీగా కూడా ఉండిపోయారు. తరువాత బెయిల్ పై బయటకు వచ్చారు. గత 14 సంవత్సరాలుగా ఆయన బెయిల్ పై బయట ఉన్నారు. కానీ ఆయన కేసులు మాత్రం విచారణకు నోచుకోవడం లేదు. దీనికి డిశ్చార్జ్ పిటిషన్లే కారణమని తెలుస్తోంది. అప్పట్లో ఓ 70 మంది వరకు జగన్మోహన్ రెడ్డి కేసుల్లో నిందితులుగా ఉన్నారు. పేరు మోసిన కంపెనీలు సైతం అప్పుడు క్విడ్ ప్రోలో భాగంగా జగన్మోహన్ రెడ్డి కంపెనీలలో పెట్టుబడులు పెట్టినట్లు సిబిఐ అభియోగాలను మోపింది. అయితే జగన్మోహన్ రెడ్డి కేసులతో తమకు సంబంధం లేదని.. తమ పేరును తొలగించాలని కోరుతూ ఎప్పటికప్పుడు పారిశ్రామికవేత్తలు కోర్టుల్లో డిశ్చార్జ్ పిటిషన్ దాఖలు చేశారు. దాని ఫలితంగానే జగన్మోహన్ రెడ్డి కేసులు విచారణకు రాకుండా ఆగిపోతున్నాయి

# క్రాస్ రోడ్స్ లో జగన్ ..
# సజ్జల వైపా, విజయసాయి వైపా..

**విజయవాడ, జనవరి 26, పెన్ పవర్:**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కోటరీ రగడ ఇప్పుడు బహిరంగ చర్చకు వచ్చేసింది. పార్టీ ఆవిర్భావం నుండి జగన్ వెన్నంటే ఉండి, 2019 విజయపథంలో కీలక పాత్ర పోషించిన విజయసాయిరెడ్డి, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీకి , జగన్‌కు దూరమయ్యారు. కానీ తాను జగన్ కోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆయన సంకేతాలు పంపుతున్నారు. కాకపోతే ప్రస్తుతం ఉన్న సజ్జల కోటరీని బయటకు పంపాలంటున్నారు. దీంతో జగన్ కు ఇప్పుడు కొత్త ఆలోచనలు వచ్చే అవకాశం ఉంది. ఒకప్పుడు జగన్ 'ఏ-2'గా, పార్టీకి వెన్నెముకగా భావించిన విజయసాయిరెడ్డి ఇప్పుడు దూరమయ్యారు. అయితే తాను జగన్‌కు దూరం కాలేదని, తనను జగన్ నుండి ప్రస్తుతం ఉన్న కోటరీ సభ్యులే దూరం చేశారని ఆయన బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సహా ప్రస్తుతం జగన్ చుట్టూ ఉన్న వారికి కనీస రాజకీయ పరిజ్ఞానం లేదని, వారు జగన్‌ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన విమర్శించడం పార్టీలో ఉన్న తీవ్ర విభేదాలను సూచిస్తోంది. తనను తిరిగి పార్టీ బాధ్యతల్లోకి తీసుకుంటే కూటమిని విడగొట్టి, జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెడతానని ఆయన చేస్తున్న ప్రకటన వైసీపీ శ్రేణుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.వైసీపీ క్షేత్రస్థాయి క్యాడర్‌లో విజయసాయిరెడ్డి పట్ల సానుకూలత కనిపిస్తోంది. 2019 ఎన్నికల సమయంలో పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసి, బూత్ స్థాయి వరకు యంత్రాంగాన్ని నడిపించిన ఘనత విజయసాయిరెడ్డిదేనని మెజారిటీ కార్యకర్తలు నమ్ముతున్నారు. అదే సమయంలో 2024 ఎన్నికల్లో పార్టీ ఘోర పరాజయానికి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వంలోని కోటరీ అనుసరించిన అతి విశ్వాసం, కార్యకర్తలకు నేతలను దూరం చేసిన తీరే కారణమని క్యాడర్ బలంగా విశ్వసిస్తోంది. క్షేత్రస్థాయి పరిస్థితులను జగన్ దృష్టికి వెళ్లకుండా అడ్డుకున్నారనే అపవాదు సజ్జల కోటరీపై బలంగా పడింది.ప్రస్తుతం జగన్ మోహన్ రెడ్డి ఒక కీలకమైన కూడలిలో ఉన్నారు. ఆయన ముందు ప్రధానంగా రెండు మార్గాలు కనిపిస్తున్నాయి: ఒకటి, గడిచిన ఐదేళ్లుగా తన వెన్నంటే ఉండి, పార్టీ విధానాలను నడిపించిన సజ్జల. ప్రస్తుత కోటరీనే నమ్ముకుని ముందుకు సాగడం. రెండు, పాత మిత్రుడిని, వ్యూహకర్తను విశ్వసించి విజయసాయిరెడ్డికి మళ్లీ పగ్గాలు అప్పగించడం. అయితే, జగన్ సాధారణంగా తాను నమ్మిన వారిని వదులుకోవడానికి ఇష్టపడరని, కానీ ఇప్పుడు పార్టీ ఉనికికే ప్రమాదం ఏర్పడిన తరుణంలో ఆయన తన పంథాను మార్చుకుంటారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.విజయసాయిరెడ్డి ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ నాయకులతో వ్యక్తిగత సంబంధాలను కలిగి ఉన్నారు. ఆయనను పక్కన పెట్టడం వల్ల ఉత్తరాంధ్రతో పాటు పలు జిల్లాల్లో పార్టీ పట్టు కోల్పోయిందనే వాదన ఉంది. మరోవైపు, సజ్జల రామకృష్ణారెడ్డి అన్ని విభాగాలను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నం చేసినప్పటికీ, అది కేవలం పాలనాపరమైన సలహాలకే పరిమితమైందని, రాజకీయ వ్యూహాల్లో ఆయన విఫలమయ్యారని పార్టీలోని ఒక వర్గం భావిస్తోంది. ఇప్పుడు విజయసాయిరెడ్డి నేరుగా సవాల్ విసురుతున్నందున జగన్ ఎవరి వైపు మొగ్గు చూపుతారనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం ఏపీలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అత్యంత పటిష్టంగా ఉంది. ఇటువంటి బలమైన ప్రత్యర్థిని ఎదుర్కోవాలంటే కేవలం సామాజిక సమీకరణాలు మాత్రమే సరిపోవని, రాజకీయంగా చీలికలు తెచ్చే పక్కా వ్యూహాలు అవసరమని విజయసాయిరెడ్డి అభిప్రాయపడుతున్నారు. ఆయనకు ఉన్న పాత నెట్‌వర్క్, రాజకీయ చాణక్యం ఇప్పుడు పార్టీకి అవసరమని క్యాడర్ కోరుకుంటోంది. జగన్ తన కోటరీని ప్రక్షాళన చేయకుండా కేవలం ప్రజల్లోకి వెళ్తే ఫలితం ఉండదని, లోపల వ్యవస్థను మార్చాలని కోరుకుంటున్నారు. రాబోయే రోజుల్లో జగన్ కోటరీలో మార్పులు జరిగే అవకాశాలను కొట్టిపారేయలేం. ఒకవేళ విజయసాయిరెడ్డిని జగన్ ఆహ్వానిస్తే సజ్జల కోటరీ బయటకు పోవాల్సి ఉంటుంది. జగన్ ఇప్పటికీ మౌనంగానే ఉంటూ పరిణామాలు గమనిస్తున్నారు. విజయసాయిరెడ్డి చేస్తున్న ప్రతిపాదన జగన్ హృదయాన్ని గెలుచుకుంటుందా లేక కోటరీ గోడలకు తగిలి వెనక్కి వస్తుందా అనేది వేచి చూడాలి.



# లోకల్ పోల్స్ కు జనసేన ప్లాన్



**కాకినాడ, జనవరి 16, పెన్ పవర్:** పార్టీ పెట్టినప్పటి నుంచి పవన్ స్ట్రాంగ్ ఓ నమ్మకం మీదే ఉంటూ వస్తున్నారు. 20 ఏళ్లు పోరాడడానికి కూడా సిద్ధం. కానీ వన్స్ వి స్టెప్ ఇన్..పాతుకు పోతామంటూ చెప్పుకొచ్చారు. ఎవరి మీదో ఆధారపడి..ఏ పార్టీ నుంచో లీడర్లు వస్తారని..ఆశపడట్లేదు. నాయకులు ఎక్కడి నుంచో రారు. కార్యకర్తలనే లీడర్లుగా తీర్చిదిద్దుతామంటున్నారు.ఇదే విషయంపై గత కొన్ని రోజులుగా సీరియస్ ఫోకస్ పెట్టారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే పనిలో బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 21 అసెంబ్లీ, ఇద్దరు ఎంపీ, ఇద్దరు ఎమ్మెల్సీలు, ముగ్గురు మంత్రులు, పలువురు కార్పొరేషన్ ఛైర్మన్లు, డైరెక్టర్లతో బలంగా ఉన్న పార్టీని రానున్న రోజుల్లో మరింత బలోపేతం చేయాలని ఫిక్స్ అయిపోయారు. కూటమిలో భాగస్వామ్యంగా ఉంటూనే సొంతంగా బలపడేందుకు వ్యూహ రచన చేస్తున్నారు.అధికారం, విపక్షం అన్న తేడా లేకుండా.. రోల్ ఏదైనా పది కాలాల పాటు పార్టీ నిలబడాలని కలలు కంటున్నారు పవన్. ఇందుకోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ పటిష్టతపై ఫోకస్ పెట్టి..పార్టీ కమిటీలు నియామక ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించారు. మార్చి 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం నాటికి కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని డెడ్ లైన్ పెట్టారు.పార్టీలో జరుగుతున్న కొన్ని అంతర్గత సంఘటనలపైనా పవన్ దృష్టి పెట్టారట. వీటిపై తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై జనసేన నేతలతో ఇటీవలే పవన్ సమావేశం నిర్వహించారు. కొందరు పార్టీ నేతల చుట్టూ ఉన్న వివాదాలు ఆర్థిక, వ్యక్తిగత ఘర్షణలు, మానసిక బలహీనతలు, వ్యక్తిగత, కుల విభేదాలు, వివాహేతర సంబంధాల విషయంలో జరుగుతున్న గొడవలపై పవన్ ఆరా తీసినట్లు ఇన్‌సైడ్ టాక్.అలాంటివన్నీ వ్యక్తిగత అంశాలుగా మాత్రమే చూడాలని..పార్టీ పరంగా వారిపై యాక్షన్ తీసుకోవాలని ముఖ్య నేతలకు సూచించారు పవన్. అయితే ఇలాంటివన్నీ పార్టీకి ఆపాదించే కుట్ర జరుగుతుందని అలాంటి వాటిని తిప్పికొట్టాలని పార్టీ నేతలకు సూచిస్తున్నారు పవన్. అయితే పవన్ ఇంతలా పార్టీపై ఫుల్ ఫోకస్ పెట్టడానికి ప్రధాన కారణం స్థానిక సంస్థల ఎన్నికలే అంటున్నారు నేతలు.సార్వత్రిక ఎన్నికల్లో 21 అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు మాత్రమే తీసుకున్న పవన్..స్థానిక సంస్థల ఎన్నికల్లో..మెజార్టీ స్థానాలు తీసుకుని పట్టు సాధించేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. కూటమిలో భాగంగా జనసేనకు బలం ఉన్నచోట్ల ఎక్కువ స్థానాల్లో పోటీ చేసే యోచనలో ఉన్నారట. మార్చిలోపు పార్టీ నిర్మాణం పూర్తి చేసి..స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలనేది పవన్ ఆలోచనగా చెబుతున్నారు.పాలిటిక్స్ ఈజ్ ఆల్‌వేస్ డైనమిక్స్. రాజకీయాలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. ఎప్పటికప్పుడు పరిస్థితులను బట్టి మారుతూనే ఉంటాయ్. పాలిటిక్స్ ఎప్పుడు ఎలా ఉంటాయో ఎవరు చెప్పలేని పరిస్థితి. పైగా ప్రజెంట్ పాలిటిక్స్ అయితే వెరీ డిఫరెంట్. ఇవాళ ఓ పార్టీలో ఉన్న నేత రేపు ఏ పార్టీలో ప్రత్యక్షం అవుతారో..ఎందుకు పార్టీ మారుతారో అంతకంటే అర్థం కానీ పొలిటికల్ సినారియో ఈనాటిది.

రాజకీయం అంటే అవసరాలు, ఇచ్చిపుచ్చుకోవడాలు అన్నట్లుగా మారిపోయిన సిచ్యువేషన్.కానీ జనసేన పుట్టుక వేరు. అది నడుస్తున్న తీరు వేరు. ఓ లక్ష్యం కోసం..రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్తుంటారు పవన్ కల్యాణ్. తానే రెండుచోట్ల ఓడినా..ఆయన పార్టీ ఎక్కువ రోజుల ఉండదని విమర్శలు వచ్చినా..ఆయనెక్కడా తగ్గలేదు. పదవుల కోసం ఆరాటపడలేదు. కానీ పార్టీని మాత్రం లైమ్‌లైట్‌లో ఉంచుతూ వచ్చారు.ఎందుకంటే గతంలో ఎంతోమంది పార్టీలు పెట్టి కొన్ని రోజులు పాలిటిక్స్‌లో ఉండి తిరిగి బ్యాక్ టు పెవిలియన్ అన్నవారున్నారు. కానీ పవన్ రూటు సెపరేటు. ఆయనదంత ఫ్యూచర్ ప్లాన్. అధికారం, ప్రతిపక్షం అనే మాటల కంటే..మంచి కోసం మార్పు అనే లైన్‌లోనే పనిచేసుకుంటూ వస్తున్న సేనాని ఇప్పుడు సరికొత్త స్కెచ్ వేస్తున్నారట.జనసేన అనేది అధికారం కోసం..అవసరాల కోసం ఏర్పడలేదని ప్రూవ్ చేసేందుకు..రాబోయే తరానికి మంచి నేతలను..మంచి రాజకీయ సంప్రదాయాలను అందించేలా ఫ్యూచర్ ప్లాన్ రెడీ చేశారట. అందుకు స్థానిక సంస్థల ఎన్నికలను, మున్సిపోల్స్‌ను అస్త్రంగా మార్చుకోవాలని భావిస్తున్నారట సేనాని. పవన్ స్ట్రాటజీస్ ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి మరి.

# రోహిత్‌ను వెనక్కి నెట్టి సూర్య టాప్‌కు.. కెప్టెన్సీలో టీమిండియా కెప్టెన్ వరల్డ్ రికార్డ్



**హైదరాబాద్ పెన్ పవర్:** సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలోని టీమిండియా టీ20 జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తుంది. రోహిత్ శర్మ తర్వాత భారత టీ20 పగ్గాలు చేపట్టిన సూర్య జట్టును సక్సెస్ ఫుల్ గా నడిపిస్తున్నాడు. ఒక్క సిరీస్ కూడా ఓడిపోకుండా జట్టుకు విజయాలను అందిస్తున్నాడు. ఆడేది సొంతగడ్డపై అయినా.. విదేశీ గడ్డపై అయినా భారత టీ20 జట్టును ఓడించాలంటే ప్రపంచంలోని ఏ జట్టుకైనా శక్తికి మించిన పని.

రెండేళ్లుగా ఇండియా టీ20 ఫార్మాట్ లో తిరుగు లేని జట్టుగా నిలిచింది. ముఖ్యంగా సూర్య కుమార్ యాదవ్ సారథ్యంలో జట్టు ఓ రేంజ్ లో ఆడుతుంది. కెప్టెన్సీ చేపట్టినప్పటి నుంచి బ్యాటర్ గా విఫలమైన సూర్య నాయకత్వంతో జట్టుకు విజయాలను అందిస్తూనే ఉన్నాడు.

సూర్య కెప్టెన్సీలో ఇండియా ఆసియా కప్ గెలుచుకుంది. ఆ తర్వాత ఆస్ట్రేలియా వెళ్లి అక్కడ 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 2-1 తేడాతో జయభేరి మోగించింది. 2025 ఏడాది చివర్లో సౌతాఫ్రికాపై ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ ను 3-1 తేడాతో నెగ్గింది. ప్రస్తుతం న్యూజిలాండ్ తో జరుగుతున్న 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ లో ఇండియా రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే 3-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఆదివారం (జనవరి 25) కివీస్ తో జరిగిన మ్యాచ్ లో ఇండియా 8 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో సూర్య ఖాతాలో ఒక వరల్డ్ రికార్డ్ వచ్చి చేరింది. అంతర్జాతీయ టీ20 కెప్టెన్ గా తొలి 40 మ్యాచ్ ల్లో అత్యధిక మ్యాచ్ లు గెలిపించిన కెప్టెన్ గా సూర్య రికార్డ్ సృష్టించాడు. ఇండియా టీ20 కెప్టెన్ గా సూర్య 40 మ్యాచ్ ల్లో 32 విజయాలను అందించాడు. ఈ క్రమంలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ (31), ఆఫ్ఘనిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గహార్ ఆఫ్ఘన్ (31) లను వెనక్కి నెట్టాడు. వరల్డ్ కప్ ముందు ఇండియాకు విజయాలను అందించడమే కాదు టాప్ ఇన్నింగ్స్ ఆడుతూ సూపర్ ఫామ్ లోకి వచ్చాడు. ఇటీవలే కివీస్ తో ముగిసిన మూడు టీ20 మ్యాచ్ ల్లో సూర్య బ్యాటింగ్ లోనూ చెలరేగాడు. మరి కెప్టెన్ గా సూర్య మరిన్ని రికార్డ్స్ బ్రేక్ చేస్తాడో చూడాలి.

# శాంసన్‌కు చెక్.. వరల్డ్ కప్‌లో టీమిండియా ఓపెనర్లుగా ఆ ఇద్దరూ ఫిక్స్

**2026 వరల్డ్ కప్ కు 10 రోజుల సమయం మాత్రమే ఉంది. భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న ఈ మెగా టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో భారీ హైప్ నెలకొంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది. టోర్నీ ఇండియాలోనే జరుగుతుండడంతో డిఫెండింగ్ ఛాంపియన్ టీమిండియా టైటిల్ నిలబెట్టుకుంటుందని ఫ్యాన్స్ ఎంతో ఆతృత్తగా ఎదురు చూస్తున్నారు. ఓ వైపు న్యూజిలాండ్ తో టీ20 సిరీస్ జరుగుండగానే మరోవైపు వరల్డ్ కప్ లో టీమిండియా ఓపెనర్లు ఎవరనే విషయంలో చర్చ సాగుతోంది. వరల్డ్ కప్ లో టీమిండియా ఓపెనర్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..**



**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో సిరీస్ ముందువరకు వరల్డ్ కప్ కు ఓపెనర్లు కన్ఫర్మ్ అయ్యారు. అభిషేక్ శర్మతో పాటు వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్ దిగడం ఖాయమనుకున్నారు. అయితే ప్రస్తుతం కివీస్ తో జరుగుతున్న టీ20 సిరీస్ చూస్తే శాంసన్ వరల్డ్ కప్ లో ఆడే అవకాశాలు కనిపించడం లేదు. శాంసన్ పేలవ ఫామ్ ఇందుకు కారణం. న్యూజిలాండ్ తో ఇప్పటివరకు జరిగిన మూడు టీ 20 మ్యాటిక్ ల సిరీస్ లో శాంసన్ ఘోరంగా విఫలమయ్యాడు. మూడు మ్యాచ్ ల్లో కలిపి 16 పరుగులే చేసి పూర్తిగా నిరాశపరిచాడు. మరోవైపు ఇషాన్ కిషాన్ మాత్రం తనకు వచ్చిన అవకాశాన్ని వినియోగించుకున్నాడు. తొలి టీ20లో 8 పరుగులే చేసి విఫలమైనా రెండో టీ20 లో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. 32 బాల్స్‌లోనే 11 ఫోర్లు, 4 సిక్స్‌లతో 76 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్నాడు. ఆదివారం (జనవరి 25) జరిగిన మూడో టీ20లోనూ 12 బంతుల్లోనే 28 పరుగులు చేయి జట్టుకు మెరుపు ఆరంభం ఇచ్చాడు. కిషాన్ దూకుడు చూస్తుంటే వరల్డ్ కప్ ప్లేయింగ్ 11లో స్థానం దక్కించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. తిలక్ వర్మ జట్టులోకి వస్తే కిషన్ లేదా శాంసన్ లలో ఒకరు తప్పుకోవాలి. దీని ప్రకారం ఫామ్ లో ఉన్న కిషాన్ ను అభిషేక్ శర్మతో ఓపెనింగ్ కు పంపొచ్చు.

# ప్లేయర్ అంటే ఇలా ఉండాలి: వెనక్కి డైవ్ చేస్తూ పాండ్య సూపర్ మ్యాన్ క్యాచ్..




**హైదరాబాద్ పెన్ పవర్:** న్యూజిలాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య తన ఫీల్డింగ్ విన్యాసాలతో ఆశ్చర్యపరిచాడు. ఆదివారం (జనవరి 25) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ఒక స్టన్నింగ్ క్యాచ్ లో మైండ్ పోగొట్టాడు. ఇన్నింగ్స్ తొలి ఓవర్ లోనే ఈ సీన్ చోటు చేసుకుంది. హర్షిత్ రానా వేసిన బంతిని కాన్వే మిడాఫ్ దిశగా ఆడాడు. టైమింగ్ మిస్ కావడంతో బంతి అక్కడే గాల్లో లేచింది. మిడాన్ లో ఫీల్డింగ్ చేస్తున్న పాండ్య వెనక వైపు నుంచి డైవ్ చేసి క్యాచ్ అందుకున్నాడు. హార్దిక్ పాండ్య పట్టిన క్యాచ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్ లో తొలి ఓవర్ లో అద్భుతమైన క్యాచ్ అందుకున్న పాండ్య రెండో ఓవర్లో ఒక వికెట్ తీసుకున్నాడు. క్రికెట్ లో 3ణ ప్లేయర్ అంటే ఎలా ఉండాలో పాండ్య చూపించాడు. బ్యాటింగ్ లో అవకాశం వచ్చినప్పుడు దుమ్ములేపే పాండ్య బౌలింగ్ లోనూ రాణిస్తున్నాడు. ఈ రెండింటితో పాటు తన ఫీల్డింగ్ విన్యాసాలతో అబ్బురపరుస్తున్నాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే న్యూజిలాండ్ తో జరిగిన మూడో టీ20లో టీమిండియా విశ్వరూపం చూపించింది. ప్రత్యర్థి కివీస్ ను పసికూనగా మార్చేసి చిత్తుచిత్తుగా ఓడించారు. 154 పరుగుల టార్గెట్ ను కేవలం 10 ఓవర్లలోనే ఫినిష్ చేశారు. ఓపెనర్ అభిషేక్ శర్మ (20 బంతుల్లో 60: 7 ఫోర్లు, 5 సిక్సర్లు), కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ (26 బంతుల్లోనే 57: 6 ఫోర్లు, 3 సిక్సర్లు) విశ్వ రూపం చూపించి కివీస్ కు ఘోరమైన పరాభవాన్ని మిగిల్చారు. ఆదివారం (జనవరి 25) గౌహతి వేదికగా బర్సపారా క్రికెట్ స్టేడియంలో ముగిసిన ఈ మ్యాచ్ లో 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు. బౌలింగ్ లో బుమ్రా, బిష్ణోయ్ చెలరేగేడంతో పాటు బ్యాటింగ్ లో అభిషేక్ చుక్కలు చూపించి మ్యాచ్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 153 పరుగులు చేసింది. ఛేజింగ్ లో ఇండియా మూడు వికెట్లు కోల్పోయి 10 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 155 పరుగులు చేసి గెలిచింది. ఈ విజయంతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ ను ఇండియా మరో రెండు మ్యాచ్ లు మిగిలి ఉండగానే 3-0 తేడాతో సిరీస్ కైవసం చేసుకుంది.

# నిఖిల్.. ప్రతీసారి ఇలానే..







టాలీవుడ్ యంగ్ హీరో నిఖిల్ సిద్ధార్థ్ కెరీర్ గ్రాఫ్ గమనిస్తే ఒక వింతైన, ఆసక్తికరమైన సెంటిమెంట్ కనిపిస్తుంది. సాధారణంగా సినిమా వాయిదా పడితే అంచనాలు తగ్గిపోతాయని, నెగిటివ్ బజ్ వస్తుందని అందరూ భయపడతారు. కానీ నిఖిల్ విషయంలో మాత్రం కథ పూర్తిగా రివర్స్. ఆయన సినిమా ఎప్పుడు లేట్ అయితే అప్పుడు అది బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ హిట్ గా నిలుస్తోంది. 'స్వామిరారా' సినిమా నుండి మొదలైన ఈ 'డిలే' సెంటిమెంట్ ఇప్పటికీ కంటిన్యూ అవుతుండటం విశేషం.

నిఖిల్ కెరీర్‌ను మలుపు తిప్పిన 'స్వామిరారా' విడుదల కావడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంది. చాలా కాలం ల్యాబ్‌లోనే ఉండిపోయిన ఆ సినిమా తీరా థియేటర్లకు వచ్చాక సంచలన విజయం సాధించింది. ఆ తర్వాత వచ్చిన 'కార్తికేయ', 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రాలు కూడా అనుకున్న సమయానికి రాకుండా వాయిదా పడినా సరే, బాక్సాఫీస్ దగ్గర మాత్రం నిఖిల్ కు మంచి వసూళ్లు తెచ్చిపెట్టాయి. ఈ క్రమంలో నిఖిల్ సినిమాల వాయిదా అనేది ఒక పాజిటివ్ సైన్ గా మారిపోయింది. ముఖ్యంగా 'అర్జున్ సురవరం' సినిమా పరిస్థితి చూస్తే ఈ సెంటిమెంట్ ఎంత స్ట్రాంగ్ గా ఉందో అర్థమవుతుంది. దాదాపు ఏడాదిన్నర కాలం వాయిదా పడుతూ వచ్చిన ఈ మూవీ, చివరికి థియేటర్లలోకి వచ్చి హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఆ తర్వాత పాన్ ఇండియా రేంజ్ లో హిట్ అయిన 'కార్తికేయ 2' కూడా అనేకసార్లు వాయిదా పడి రిలీజ్ అయ్యింది. ఫలితం ఏంటో మనందరికీ తెలిసిందే. అలాగే 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', '18 పేజెస్' కూడా ఇదే బాటలో నడిచి నిఖిల్ ఖాతాలో హిట్లుగా చేరాయి. ప్రస్తుతం నిఖిల్ తన 20వ చిత్రం 'స్వయంభూ'తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతున్నారు. పీరియడ్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ సినిమా ఫిబ్రవరిలో రిలీజ్ కావాల్సి ఉన్నా, గ్రాఫిక్స్ పనుల కోసం ఏప్రిల్ 10కి వాయిదా పడింది. గ్రాండ్ విజువల్స్ కోసం మేకర్స్ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు నిఖిల్ పాత సెంటిమెంట్‌ను గుర్తు చేస్తోంది. సినిమా లేట్ అయింది కాబట్టి ఈసారి కూడా పక్కా హిట్ కొట్టబోతున్నారనే చర్చ ఫిలిం నగర్ సర్కిల్స్‌లో మొదలైంది. ఈ సెంటిమెంట్ వెనుక అసలు రహస్యం నిఖిల్ తీసుకునే జాగ్రత్తలే అని చెప్పాలి. సినిమా అవుట్‌పుట్ సంతృప్తికరంగా లేకపోతే ఆయన రిలీజ్ చేయడానికి అస్సలు ఒప్పుకోరు. క్వాలిటీ కోసం ఎంత కాలమైనా వెయిట్ చేయడం ఆయనకు అలవాటు. అందుకే లేట్ అయినా సరే, థియేటర్లో ఆడియన్స్ కు ఒక పర్ఫెక్ట్ సినిమా అందుతుంది. నేటి జనరేషన్ ఆడియన్స్ కూడా కంటెంట్ బాగుంటే సినిమా ఎప్పుడు వచ్చినా ఆదరిస్తారని నిఖిల్ సినిమాలు ప్రూవ్ చేస్తున్నాయి. సమ్మర్ కానుకగా ఏప్రిల్ 10న రాబోతున్న 'స్వయంభూ'పై భారీ అంచనాలు ఉన్నాయి. గ్రాఫిక్స్ కోసం తీసుకున్న ఈ ఎక్స్‌ట్రా టైమ్ సినిమాకు ఏ రేంజ్ లో హెల్ప్ అవుతుందో చూడాలి. నిఖిల్ తన కెరీర్ లోనే హైయెస్ట్ బడ్జెట్ తో తీస్తున్న ఈ మూవీ, తన డిలే సెంటిమెంట్ ను కంటిన్యూ చేస్తూ మరోసారి రికార్డులు తిరగరాయాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. ఈ వారియర్ కథ ఏప్రిల్ లో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రభంజనం సృష్టిస్తుందో వేచి చూడాలి.

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D. No. 41-1/5-1, Srinivasa Tower, Flat No. S2, Gowthami Nagar, Krishnalanka, Vijayawada, NTR Dist. editor GANTYADA APPARAO. PRGI Registration No. " APTEL/25/A4561" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965